



# విజయభాను







విశాఖపట్నం, మంగళవారం 16-06-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 241 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# కడప స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై సీఎం జగన్ సమీక్ష

- ఈక్విటీ కింద రూ.500 కోట్లు కేటాయించాలని సీఎం ఆదేశం
- ఎంపిక చేసిన భాగస్వామ్య సంస్థతో రెండు నెలల్లోగా ఒప్పందం




అమరావతి : కడప స్టీల్‌ప్లాంట్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిం చారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ఈక్విటీ కింద రూ.500 కోట్లు కేటాయిం చాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్ సహా పలువురు అధికారులు హాజరు అయ్యారు. కడప స్టీల్‌ప్లాంట్ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ హైగ్రేడ్ స్టీల్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కోసం ఆసక్తి చూపిస్తున్న సంస్థలతో చర్చల వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. హ్యుందాయ్, టాటా స్టీల్స్, ఎస్సార్ స్టీల్ సహా పలు కంపెనీలతో జరిపిన

తరువాయి 2లో..

# భారత్‌లోకే ఆక్రమిత కశ్మీర్

- ఐదేండ్లలో మారనున్న కశ్మీర్ ముఖచిత్రం
- దాంతో పీవోకే ప్రజలచూపు భారత్ వైపు
- పార్లమెంటు తీర్మానంతో వారి కలలు నిజం
- భవిష్యత్తు పరిణామానికి ఎదురుచూడండి
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సంచలన వ్యాఖ్య



న్యూఢిల్లీ: రాబోయే ఐదేండ్లలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతో జమ్ముకశ్మీర్ ముఖచిత్రాన్నే మార్చనున్నామని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆ అభివృద్ధిని చూసి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) ప్రజలు కూడా భారత్‌లో భాగస్వాములైతే బాగుంటుందని కలలు కంటారని చెప్పారు. ప్రజలు అలా కోరుకున్న మరుక్షణం పార్లమెంటు తీర్మానం ద్వారా వారి కలలను నిజం చేస్తామన్నారు. ఆదివారం ఆయన జమ్ముకశ్మీర్‌లో వర్చువల్ జనసంవాద్ ర్యాలీలో పాల్గొన్నారు. తీర్మానం తర్వాత పీవోకే కూడా భారత్‌లో అంతర్భాగం అవుతుందన్నారు. 'జమ్ముకశ్మీర్ అభివృద్ధే మా మొదటి ప్రాధాన్య అంశమని చెప్పడంలో మేం విజయవంతమయ్యాం.

ఐదేండ్లలో రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేశాం. కేంద్రీయ వర్సిటీలు, ఎయిమ్స్ స్థాపించాం. రాబోయే ఐదేండ్లలో జమ్మూకశ్మీర్ ముఖచిత్రం మారుతుంది. పీవోకే వాళ్లు ఇండియాలో చేరాక వారి తలరాత కూడా మారుతుంది. భవిష్యత్తులో జరిగేదాని కోసం ఎదురుచూడండి' అని అన్నారు.

పీవోకే భారత్‌లో అంతర్భాగమని పార్లమెంటు ఇప్పటికే తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 370

తరువాయి 2లో..

# 'రూ.150 కోట్ల స్కామ్‌లో తండ్రీకొడుకులకు వాటా'

## చంద్రబాబు, లోకేష్‌పై మంత్రి బొత్స ఆరోపణలు

గుంటూరు: ఈఎస్ఐ అవినీతిలో ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌కు కూడా వాటా ఉందని మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. రూ.150 కోట్ల అవినీతిలో వారికి వాటా ఉన్నందునే అసలు విషయం పక్కనపెట్టి అచ్చెన్నాయుడు అరెస్టు అన్యాయం అని మాట్లాడుతున్నారని విమర్శించారు. అచ్చన్నాయుడును కలవాలంటే ఎవరైనా కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే మంత్రి తెలిపారు. అచ్చెన్నాయుడును కలిసేందుకు అనుమతి ఇవ్వలేదని చంద్రబాబు ప్రభుత్వాన్ని నిందించటం సరికాదని హితవు పలికారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఈఎస్ఐలో అవినీతి

తరువాయి 2లో..



# ఏపీలో కొత్తగా 246 పాజిటివ్ కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 246 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. గడిచిన 24 గంటల్లో 15,173 పరీక్షలు చేయగా.. వారిలో 246 మంది పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 5087?కి చేరింది. తాజాగా రెండు మరణాలు సంభవించడంతో మొత్తం మృత్యుల సంఖ్య 86కి పెరిగింది. ఇప్పటి వరకు వైరస్ నుంచి 2770 మంది బాధితులు కోలుకుని డిశ్చార్ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2231 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ మేరకు ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ సోమవారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

మరోవైపు వైరస్ నివారణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున పరీక్షలు నిర్వహించడంతో పాటు కట్టుదిట్టమైన చర్యలను చేపడుతోంది.



ఆంధ్రప్రదేశ్ సామాజిక, ఆర్థిక సర్వే నివేదికను తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పాముల పుష్పశ్రీవాణి, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం జగన్ సర్కార్ మరో ముందడుగు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం మరో ముందడుగు వేసింది. రైతన్నకు భరోసాగా నిలుస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ప్రతి మాటను నిలబెట్టుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సోమవారం అనుమతినిచ్చింది. రైతులకు తొమ్మిది గంటలు పగటిపూట విద్యుత్ అందించే చర్యల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ ?కార్పొరేషన్ లిమిటెడ్ పంపిన ప్రతిపాదనలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఇప్పటికే రైతులకు అందించే సబ్సిడీని గత ప్రభుత్వాలు ఇచ్చిన దానితో పోలిస్తే జగన్ సర్కార్ మూడు రెట్లు పెంచింది.

2015-16లో 3186 కోట్ల సబ్సిడీని ఇస్తే 2020-21లో ప్రభుత్వం దానిని 8354 కోట్లకు పెంచింది.

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 18.37 లక్షల పంపుసెట్లకు గాను 12221 మిలియన్ వాట్ల విద్యుత్ అవసరాన్ని గుర్తించినట్లు విద్యుత్ శాఖ తెలిపింది.

## ఎల్జీ పాలిమర్స్ మృతుల విషయంలో

# టీడీపీది శవరాజకీయం


-అచ్చెన్నాయుడిని పరామర్శించేందుకు టైం దొరికింది కానీ..
పాలిమర్స్ బాధితులను పరామర్శించేందుకు దొరకలేదా?
- వచ్చే మహానాడును జైలు నుంచే నిర్వహిస్తారా!
-పాలిమర్స్ మృతుల కుటుంబాలకు రూ. 50 వేలు ఇచ్చి లేఖలా..?
-రాజకీయం కోసమే ఎల్జీ పాలిమర్స్‌ను వాడుకున్న చంద్రబాబు
-చంద్రబాబు ఎప్పుడైనా కోటి పరిహారం ఇచ్చాడా?
- టీడీపీ హయాంలో ఆరు లక్షల కోట్ల స్కాంలు జరిగాయి.
- వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి
ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్



విశాఖపట్నం : ఎల్జీ పాలిమర్స్ భాదితులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకుందని, చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ఎవరికైనా కోటి పరిహారం ఇచ్చారా అని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్ నాథ్ ప్రశ్నించారు. సోమవారం వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేసుకునే మహానాడు కార్యక్రమాన్ని జామ్ యాప్ లో చేశారని, వచ్చేసారి జైలు లో చేస్తారని ఎద్దేవా చేశారు. ఇటీవల విశాఖపట్నం లో జరిగిన ఎల్జీ పాలీమార్స్ దుర్ఘటన లో మృతి చెందిన కుటుంబాలకు తెలుగు దేశం పార్టీ తరపున ఒక్కొక్కరికి యాభై వేల రూపాయలు ఇవ్వమని చంద్రబాబు నాయుడు పార్టీ

తరువాయి 2లో..


# గ్యాస్ లీకేజీ బాధితులకు చంద్రబాబు లేఖలు



అమరావతి : ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజీ ఘటనలో మృతుల కుటుంబాలకు తెదేపా అధినేత చంద్రబాబు లేఖలు రాశారు. విశాఖ తెదేపా నేతలు వ్యక్తిగతంగా కలిసి ఈ లేఖలను అందించనున్నారు. మృతుల కుటుంబాలకు సాంత్వనగా రూ.50 వేల ఆర్థిక సాయం కూడా ఇవ్వనున్నారు. 'గ్యాస్ దుర్ఘటనలో 15 మంది మృతి చెందడం నా మనసును కలచివేసింది. వందల మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందడం చూసి చలించిపోయాను. ఎల్జీ పాలిమర్స్‌ను వైకాపా ప్రభుత్వం వెనకేసుకురావడం విచారకరం. వ్యక్తిగతంగా పరామర్శించడానికి వైకాపా ప్రభుత్వం సహకరించలేదు. రాష్ట్ర ప్రజల కష్టనష్టాల్లో తెదేపా ఎప్పుడూ అండగా ఉంటుంది. బాధిత కుటుంబాలకు రూ.50 వేలు ఆర్థికసాయం బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.

# సగానికి పైగా కోలుకున్నారు : కేంద్రం

దిల్లీ: దేశంలో కరోనా వైరస్ విజృంభిస్తోంది. వరుసగా రెండో రోజు 11వేల కేసులకు పైగా నమోదయ్యాయి. అయితే మహమ్మారి ఉద్ధృతమవుతున్నప్పటికీ కోలుకున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతుండటం ఊరట కలిగిస్తోంది. నాటికి రికవరీ రేటు 50.60 శాతానికి చేరిందని కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో 3,20,922 మంది మహమ్మారి బారిన పడగా 1,62,379 మంది కోలుకున్నారు. గడిచిన 24 గంటల్లో 11,929 కేసులు నమోదవ్వగా 8,049 మంది డిశ్చార్జి అయ్యారు. అయితే 311 మంది మృతి చెందడంతో ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 9,195కి చేరింది. మరోవైపు కరోనా




తీవ్రత అధికంగా ఉన్న దిల్లీలో వైరస్‌ను అదుపులోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజల్‌తో పాటు ఉన్నతాధికారులతో

తరువాయి 2లో..




# ఫ్యాబ్రికేషన్ కంపెనీ లో పేలుడు ...

## ఒకరి మృతి మరోకరికి తీవ్ర గాయాలు ...



విశాఖక్రైం : వడ్లపూడి ఆటోనగర్ ఒక ఫ్యాబ్రికేషన్ కంపెనీ లో పేలుడు సంభవించింది ప్లాస్టిక్ డ్రమ్ పేలి అక్కడిఅక్కడే ఒక్కరు మృతి చెందగా , మరొక్కరి తీవ్ర గాయలయ్యాయి. అతడి పరిస్థితి విషమం గ ఉండటంతో అతడిని హాస్పిటలకు తరలించారు.

ప్రమాదానికి సంబందించి పోలీసు లు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి సోమవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో డ్రమ్ తెరుస్తున్న సమయంలో ఒక్క సారిగా డ్రమ్ పగిలి పేలుడు సంబవించింది .

దువ్వాడ పోలిస్ స్టేషన్ పరిది ఈ సంఘటన చోటుచేసుకుంది, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితి సమీక్షించారు . మృతి చెందిన వ్యక్తి వన్ టౌన్ ఏరియా కు చెందిన ఎస్ కె దాస్ గా పోలీసులు గుర్తించారు . ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరొ వ్యక్తి సత్యనారయణ కు హాస్పిటలకు తరలించి వైద్యం అందిస్తున్నారు.

ప్రమాదానికి సంబందించి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు .

# హోమ్ ఉల్లంఘనకు నోటీసులు : జిల్లా కలెక్టర్

శ్రీకాకుళం, : హెూమ్ క్వారంటీన్ ఉల్లంఘనలకు నోటీసులు జారీ చేసామని జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. కోవిడ్ 19 వ్యాప్తి నివారణకు జిల్లాలో విస్తృతమైన చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. లాక్ డౌన్ లో సైతం జిల్లాలో ప్రజలు మంచి సహకారం అందించారని ఆయన అన్నారు. లాక్ డౌన్ సడలింపుల అనంతం ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు అధికం అయ్యాయని వారి నుండి వైరస్ వ్యాప్తి జరుగుతోందని చెప్పారు. శ్రీకాకుళం నగరంలో కంటైన్మెంట్ జోన్లను జిల్లా కలెక్టర్ నివాస్ సోమ వారం పరిశీలించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా సంస్థాగత క్వారంటీన్ కేంద్రాలు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసామని తెలిపారు. ప్రస్తుతం హెూమ్ క్వారంటీన్ కు వెళతామని అభ్యరిస్తున్న వ్యక్తులకు అనుమతిస్తున్నామని అయితే వారు నిబంధనల మేరకు కఠింగా పాటించడం లేదని సమాచారం అందుతుందని చెప్పారు.

ఈ మేరకు హెూమ్ క్వారంటీన్ ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేసామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. ఇటీవల పలాస రైల్వే స్టేషన్ లో అనుమతి లేకుండా రైలు దిగిన వారిపైనా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇక మీదట కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. జిల్లాలో ఇప్పటికే బయట నుండి వచ్చిన వారి ద్వారా కరోనా వ్యాప్తి పెరిగిందని ఇది మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా ప్రజలు అందించిన సహకారం వృధాగా మారుతుందని అన్నారు. దీనిని గమనించి బయట నుండి వచ్చిన వ్యక్తులు తమ వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, గ్రామస్తుల ఆరోగ్యం దృష్ట్యా సురక్షిత చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

**మొదటి పేజీ తరువాయి**

### భారత్‌లోకే ఆక్రమిత కశ్మీర్

నిర్వీర్యం సందర్భంగా అక్సాయ్‌చిన్, పీవోకేలను కూడా స్వాధీనం చేసుకుంటామన్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాటలను రాజ్‌నాథ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాతిగౌరవం విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదని స్పష్టంచేశారు. లడఖ్ సరిహద్దు వద్ద చైనాతో నెలకొన్న ప్రతిష్టంభన నేపథ్యంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. సరిహద్దు వివాదాలపై దాచిపెట్టాల్సింది ఏమీ లేదని, సమయం వచ్చినప్పుడు పార్లమెంట్ వేదికగా వివరిస్తామని ఆయన అన్నారు. చర్చలతో సమస్యను పరిష్కరించుకుందామని చైనా అభిప్రాయపడిందని, భారత్ కూడా అదే కోణంలో ఆలోచిస్తున్నదని చెప్పారు.

### కడప స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై సీఎం జగన్ సమీక్ష

చర్చల వివరాలను ముఖ్యమంత్రికి తెలిపారు. ఆ సంస్థలు చేసిన ప్రతిపాదనలపై సమావేశంలో సీఎం జగన్ చర్చించారు. ప్రతిపాదనలు చేసిన సంస్థలతో చర్చలు జరపాలని అధికారులను ఆదేశించారు. ఎంపిక చేసిన భాగస్వామ్య సంస్థతో రెండు నెలల్లోగా ఒప్పందం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సూచించారు. అదే సమయంలో రెండు సంవత్సరాల్లో టౌన్‌షిప్, అనుబంధం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకునే దిశగా అడుగులు వేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఈ నెలాఖరులోగా సాయిల్ టెస్టింగ్, జియో టెక్నికల్ సర్వే పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. ఫ్యాక్టరీ నిర్మాణం కోసం అవసరమైన రోడ్లు, కాంపౌండ్ వాల్, విద్యుత్ సరఫరా కోసం నిర్మాణపు పనులు, అలాగే ఫ్యాక్టరీ నిర్మాణ కార్యకలాపాల కోసం కరెంటుతో పాటు ఆర్టీపీపీ లైన్ ద్వారా నిర్మాణ పనుల కోసం నీరు, అలాగే ఫ్యాక్టరీ నిర్వహణ కోసం నీటిని తరలించేందుకు అవసరమైన పనులను పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలూ తీసుకుంటామన్న అధికారులు వివరించారు.

### 'రూ.150 కోట్ల స్కామ్‌లో తండ్రీకొడుకులకు వాటా'

జరగలేదని చంద్రబాబు చెప్పగలరా? అచ్చెన్నాయుడు అవినీతికి పాల్పడలేదని చంద్రబాబు ఎందుకు చెప్పలేకపోతున్నారు? అరెస్టు అన్యాయం అని మాట్లాడితే సరిపోతుందా?' అని బొత్స సూటిగా ప్రశ్నించారు. కాగా, ఈఎస్‌ఐ కుంభకోణం కేసులో శుక్రవారం అరెస్టైన కార్మిక శాఖ మాజీ మంత్రి, టెక్కలి టీడీపీ ఎమ్మెల్యే కె.అచ్చెన్నాయుడుకు ఏసీబీ న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే.

### సగానికిపైగా కోలుకున్నారు : కేంద్రం

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఢిల్లీ ఆసుపత్రుల్లో పడకల కొరత దృష్ట్యా తక్షణమే 500 రైల్వే ఐసోలేషన్ బోగీలను కేటాయిస్తున్నట్లు అమిత్ షా వెల్లడించారు. తద్వారా 8వేల అదనపు పడకలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. భారీ స్థాయిలో కరోనా పరీక్షలు చేపడతామన్నారు.

### ఎల్జీ పాలీమార్స్ మృతుల విషయంలో టిడిపిది శవరాజకీయం

వర్గాలును ఆదేశిస్తూ లేఖలు రాయడం సిగ్గు చేటు అని అన్నారు. చంద్రబాబు కేంద్రాన్ని విశాఖలో పర్యటన చెయ్యడానికి అనుమతి అడిగారని, మళ్ళీ రెండు వారాలు తరువాత వెళతాను అని చెప్పారన్నారు. ఈ మధ్య సమయంలో మూడు సార్లు హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చి వెళ్లారని, కేవలం రాజకీయం చేయడానికే ఎల్జీ పాలిమర్స్ అంశాన్ని వాడుకున్నారని విమర్శించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా 29 మంది మరణించారని, వారిని ఎలా అదుకున్నారో అందరికీ తెలుసునని అన్నారు. ప్రభుత్వ సొమ్మును దోచేసిన అచ్చెన్నాయుడు ని పరమర్శించడానికి సమయం దొరికింది కానీ ఎల్జీ పాలిమర్స్ బాధితులను పరామర్శించడానికి సమయంలేదా అని ప్రశ్నించారు. అవినీతి స్కాంలో దొరికిపోయిన అచ్చెన్నాయుడు బీసీ లకు జ్యోతి రావ్ పూలే లా టీడీపీ నేతలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈసీఐ కుంభకోణంలో ఉన్నవారిని, ఫోర్జరీ చేసి అక్రమ బస్సులను నడిపిన వారిని అరెస్ట్ చేస్తే తప్పా అని ప్రశ్నించారు. ముద్రగడ్డ పద్మనాభం ను ఎలా అరెస్ట్ చేశారో మర్చిపోయారా అన్నారు. ప్రజలకు, రాష్ట్రానికి చంద్రబాబు చేసింది ఏదీ లేదని, బ్రతికున్న వారిని ఎప్పుడు చంద్రబాబు పట్టించుకోలేదని, చనిపోయిన తరువాత మాత్రం మొసలి కన్నీళ్లు కార్చుతారని విమర్శించారు. ఆ నాటి ఎన్టీఆర్ నుంచి ఇప్పటి ఎల్జీ పాలిమర్స్ బాధితులు వరకు ప్రతి వారిని వాడుకొని వదిలేయడం చంద్రబాబు కు అలవాటుగా మారిందన్నారు. అచ్చెన్నాయుడు, జేసీ ప్రభాకర్ రెడ్డి తప్పు లు చేశారు కనుక చట్టం తన పని తాను చేసైకుపోతోందని, ఆరు లక్షల కోట్లు స్కాంలు టీడీపీ హయాంలో జరిగాయని ఆరోపించారు. అచ్చెన్నాయుడు కి లేని జబ్బులు ఉన్నట్లు చంద్రబాబు ప్రచారాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంపై, ప్రజల పై చంద్రబాబుకు సవతి తల్లి ప్రేమ మాత్రమే వుందని అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. టిడిపి హయాంలో జరిగిన ఆరు లక్షల కోట్ల అవినీతిని ఆధారాలతో సహా బయటపెట్టాం. తాను చేసిన అరాచకాలు అన్యాయాలు చంద్రబాబు మర్చిపోయి, వైఎస్సార్ సిపి, సిఎం వైఎస్ జగన్ పై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. చంద్రబాబు అరాచకాలు అక్రమాలను తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. మొన్న మహానాడును జూమ్ యాప్ లో చేసుకున్న చంద్రబాబు.. వచ్చే ఎడాది జైలులో చేసుకోవాల్సిందే.. అంటూ ఎద్దేవా చేశారు.

# కుటుంబ చిత్రాలకు నిరంతరం ఆదరణ

## - త్వరలో మైత్రి సినిమా విడుదల - వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రముఖులు




విశాఖపట్నం : సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలను తెలియజేస్తున్న కుటుంబ చిత్రాలకు ఎల్లప్పుడూ ఆదరణ ఉంటుందని ప్రముఖ సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్ అన్నారు. సోమవారం ఇక్కడ అక్కయ్యపాలెంలో అబిద్‌నగర్‌లో మైత్రి సినిమా వాల్‌పోస్టర్‌ను పలువురు ప్రముఖులతో కలసి దివాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైత్రి సినిమాను త్వరలో విడుదల చేయనున్నట్లు దివాకర్ చెప్పారు. తొలుత ఓ.టి.టి. పద్ధతిలోనూ, తదుపరి థియేటర్ల వారీగా సినిమా విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్నిరంగాల మాదిరిగానే సినిమా రంగం మీద కూడా కరోనా ప్రభావం అత్యధికంగా వుందన్నారు. ప్రస్తుతం థియేటర్లు ప్రారంభమయ్యినప్పటికీ విడుదల చేసేందుకు తగిన సినిమాలు సిద్ధంగా లేవన్నారు. సంక్రాంతి నాటికి పలు పెద్ద సినిమాలు విడుదల కావటానికి అవకాశం వుందన్నారు. ఈలోగా చిన్న సినిమాలు విడుదలకు కొంత ఇబ్బంది లేదన్నారు. ముఖ్యఅతిథులుగా హాజరైనటువంటి నవ్యాంధ్ర ఫిల్మ్ చాంబర్ అధ్యక్షులు ఎస్.వి.ఎమ్. రావు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబులు మాట్లాడుతూ మైత్రి సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఖాయమన్నారు. సినిమా నిర్మాత, దర్శకురాలు, హీరోయిన్ మైత్రి ఈ సినిమా మంచి కథతో తెరకెక్కించారన్నారు. సినిమా నిర్మాత, దర్శకురాలు, హీరోయిన్ మైత్రి మాట్లాడుతూ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించామన్నారు. సమాజంలో జరుగుతున్న అనేక పరిణామాలను తెలియజేస్తూ ప్రతిఒక్కరూ చూడదగినదిగా వుంటుందన్నారు. ఈ సినిమాకు సెన్సార్‌బోర్డు క్లియరెన్స్ ఇచ్చిందని, ఇందుకు సంబంధించిన "యు సర్టిఫికెట్" కూడా రావడం జరిగిందన్నారు. త్వరలోనే సినిమాను విడుదల చేస్తామన్నారు.

హీరో మధు మాట్లాడుతూ తాను ఇప్పటివరకు మజిలీ, కౌసల్యసుప్రజతో పాటు అనేక సినిమాల్లో నటించడం జరిగిందన్నారు. ఈ సినిమాలో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు దక్కేవిధంగా నటించానన్నారు. ఈ అవకాశం కల్పించిన మైత్రి గారికి హీరో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ప్రకాష్, శ్యామ్‌కుమార్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

## పనులను పరిశీలించిన మంత్రి మల్లాడి



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులు సోమవారం ఉదయం నుండి ప్రారంభమయ్యాయి.శ్రీవారి ఆలయ పునర్నిర్మాణానికి సైతం గత కొంత కాలంగా అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. చివరకి అవన్నీ అధిగమించి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పర్యవేక్షణలో దేవస్థానం కమిటీ ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు శ్రీవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సంబంధించి చేపట్టవలసిన సూచనలు దేవస్థానం కమిటీ, సంబంధిత యంత్రాంగానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లాడి మాట్లాడుతూ స్వామివారి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.యానాం ప్రజల, దాతలు సహకారంతో ఆలయ పునర్నిర్మాణ పనులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయ సముదాయం కమిటీ అధ్యక్షుడు కాప గంటి ఉమాశంకర్, గంధం శంకర్రావు, కాదా వెంకటేశ్వరరావు, ఆకుల నాగేశ్వరరావు, కాప గంటి మధుసూదన రావు, ముదునూరి సహదేవ రాజు, కాప గంటి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

**అన్నవరం వై.ఎస్.ఆర్. పార్టీ ప్రముఖ నాయకులు దారా రమణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. నా పుట్టిన రోజు వేడుకలు నా తోటి నాయకులతో కార్యకర్తలతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.**



# జిల్లాలో విస్తృతంగా కోవిడ్ 19 పరీక్షలు

## జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : ప్రభుత్వ ఆదేశాల మేరకు లాక్ డౌన్ ఆంక్షల సడలింపు, ఆర్థిక లావాదేవీలు మొదలైన క్రమంలో కారోనా వ్యాప్తిని సమర్థవంతంగా నిరోధించేందుకు జిల్లాలో విస్తృతంగా కోవిడ్ 19 పరీక్షలను విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన కరోనా నియంత్రణకు నగర, గ్రామీణ ప్రాంతాలలో, కంటైన్మెంట్, నాన్ కంటైన్మెంట్ ప్రాంతాలలో అనుసరించవలసిన విధి విధానాలు, కార్యాచరణ ప్రణాళిక పై సమీక్షించారు.ఇప్పటికే కరోనా వైరస్ బాధితులు ఉన్న ప్రాంతాలలో వ్యాప్తిని తక్షణం అరికట్టడం మరణాలు సంభవించ కుండా తగిన ముందస్తు జాగ్రత్తలను చేపట్టాలన్నారు. వైరస్ ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. వృద్ధులకు, తీవ్ర అనారోగ్యాలు గల వారికి ఎక్కువగా వైరస్ సోకే అవకాశం ఉన్న హైరిస్క్ వ్యక్తులుగా గుర్తించాలన్నారు. అటువంటి వారికి తక్షణం తగిన జాగ్రత్తలు చేపట్టేందుకు కరోనా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం విశాఖ నగర ప్రాంతంలో ఎక్కువగా కంటెంట్మెంట్ ప్రాంతాల ఉన్నందున జీవీఎంసీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఈ పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరపాలన్నారు. హైరిస్క్ కేటగిరి వృద్ధులు, చక్కెర వ్యాధి, బీపీ, హృదయ, కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు, గర్భిణులను గుర్తించి కంటోన్మెంట్ ప్రాంతాలలో వారికి పరీక్షలు పది రోజులు లోగా పూర్తి చేయాలన్నారు. కంటైన్మెంట్ బయట ఉన్న హైరిస్క్ వ్యక్తులకు నెలాఖరులోగా పరీక్షలను పూర్తి చేయవలసి ఉంటుంది అన్నారు. అయితే వివిధ వయసులు, ప్రమాదకర స్థాయి, వ్యాధి వచ్చే అవకాశాలు మొదలైన అంశాలను క్రోడీకరిస్తూ ప్రణాళికాయుతంగా వేగంగా ఖచ్చితత్వంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. అయితే మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాలలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని జిల్లా ఆసుపత్రులు కమ్యూనిటీ ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది వీలైనంత వేగంగా పరీక్షలు పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ డా. జి. సృజన, వీఎంఆర్డీఏ అడిషనల్ కమిషనర్ మన్ జీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తిరుపతి రావు జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్ లక్ష్మణ్ రావు జీవీఎంసీ వైద్యాధికారి శాస్త్రి వివిధ కమిటీలకు చెందిన డాక్టర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ నెం. 3 ని వెంటనే పునరుద్దరించాలి

## - జూన్ 19న ఐటిడిఏ ముట్టడిని జయప్రదంచేయండి
## - అఖిలపక్ష రాజకీయ, గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం



విశాఖపట్నం : జి.ఓ నెం. 3 సాధన కమిటీ, గిరిజన ఉద్యోగులు సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎంవిపి గిరిజన ఉద్యోగుల సంఘం భవనంలో సంఘాల నాయకులు, అఖిలపక్ష రాజకీయ పార్టీలు సిపిఎం, సిపిఐ, సిపిఎంఎల్, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.తౌడన్న అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ అనేక గిరిజన పోరాటాల ఫలితంగా అనేక గిరిజన చట్టాలు వచ్చాయి. అందుల్లో భాగంగా జి.ఓ నెం.3 ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో తీసుకొచ్చారు. ఫలితంగా అనేకమందికి ఉపాధి అవకాశాలు లభించాయి. నేడు అట్లాంటి జి.ఓను సుప్రీంకోర్టు ఏప్రిల్ 20వ తేదీన రద్దుచేయడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుంది. వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిసన్ దాఖలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయి. అన్నింటికీ ఆర్డినెన్స్ రాష్ట్ర ప్రభుత్వం దీనికి ఇంతవరకు ఎందుకు తీసుకురాలేదో అర్థంకావటం లేదు. వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు చేసే పోరాటానికి సంపూర్ణమైన మద్దతు సిపిఎం పార్టీ ఇస్తుంది. గతంలో కూడా 1/70 పరిరక్షణకు, బాక్సైట్ కు వ్యతిరేకంగా పోరాడితేనే బాక్సైట్ జి.ఓను రద్దు చేయవలసి వచ్చింది. అన్ని పక్షాలను కలుపుకొని జి.ఓ నెం 3 మీద విశాల పోరాటాలకు సన్నదం కావాలని పిలుపునిచ్చారు. ఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసిన చరిత్ర గిరిజనులకు వుంది. గిరిజనుల పోరాట ఫలితంగానే జిఓ నెం.3 వచ్చింది. జి.ఓ నెం. 3 పరిరక్షణ కోసం సంపూర్ణమైన మద్దతు పలికారు. సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.సత్యనారాయణ మాట్లాడుతూ సిపిఐ గిరిజనుల పక్షాన వుంటుంది. గిరిజనులు చేసే పోరాటానికి ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలియజేశారు. సిపిఎంఎల్ నాయకులు గణేష్ పండా మాట్లాడుతూ గిరిజనులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన నష్టం చేకూరుస్తున్నాయి. గిరిజనులు చేసే పోరాటాలకు సంపూర్ణమైన మద్దతు వుంటుందని తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరిజనులు, దళితులకు తీవ్రనష్టం కలిగిస్తుంది. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రద్దు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయవలసిన అవరసం లేదని సుప్రీంకోర్టు తీర్పు, అటవీహక్కుల చట్టం వల్ల వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని అడవి నుండి గిరిజనులు గెంటేవేసే ప్రయత్నం, 1/70, పీసా చట్టాన్ని తూట్లుపొడిచే వ్యవహారం చేస్తుంది. దీన్నిబట్టి గిరిజనులకు తీవ్ర ద్రోహం చేస్తుంది. గిరిజనులు చేసే పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతు ఇస్తుందని అన్నారు. గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోరాబు సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజనులకు అన్యాయం చేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు శోభన్, చిన్నం నాయుడు, ధమోదర్, చంద్రశేఖర్, ముక్కి రాజేష్, జె.రమేష్, కె.త్రినాధ్ దొర తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ బిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంభం



విశాఖపట్నం : విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం. వి. వి. సత్యనారాయణ కంచరపాలెంలో ఉన్న బి. ఎన్. ఆర్. ఫౌండేషన్ లో రోటరీ క్లబ్ విశాఖపట్నం కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రారంబించారు. విశాఖపట్నం రోటరీ క్లబ్ సభ్యులు కొల్లూరు కామ రాజు ఇతర రోటరీ క్లబ్ సభ్యులు సెక్రెటరీ వి.ఆర్.కె ప్రసాదు, దీంతో తో ట్రైనింగ్ సెంటర్ ఏం జరిగింది ట్రైనింగ్ సెంటర్ కు వి. ఆర్.కె. ప్రసాద్, క్లబ్ సెక్రటరీ ఎస్వ్. చౌదరి, డి.వి.రాజు రోటరీ సహాయం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ఎం. వీర భద్రా రెడ్డి హాజరయ్యారు. కరోనా నేపథ్యంలో రోటరీ క్లబ్ కృష్ణా జిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు అనేక సేవా, సహాయ కార్యక్రమాలు ఆయన తెలియజేశారు. పేద కుటుంబాలకు ఇది బాగా ఉపయోగ పడుతుందని చెప్పారు. రోటరీ క్లబ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ టి.వి,టి తిమ్మయ్య గాంధీ అధ్యక్షతన సభ జరిగింది.

ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తరువాత ఈ ట్రైనింగ్ సెంటర్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గతంలో ఇక్కడ 15 మెషిన్స్ తో టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ తో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కమ్యూనిటీ ముఖ్యంగా పేద ప్రజలకు అందుబాటులోకి రోటరీ క్లబ్ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రాజెక్టు చైర్మన్ ఎం. జగన్ మోహన్, జాయింట్ సెక్రెటరీ జి. మోదాంబికా దేవి, రొటేరియన్లు ఎం. శ్రీకాంత్, మోహన్లాల్ జైన్, రాంజీ, బి.ఎం.ఆర్ ఆర్ ఫౌండేషన్ ట్రస్టీ బి. ఈశ్వరమ్మ, సెక్రెటరీ బుజ్జి, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ రమాదేవి, ఇతర ట్రస్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జివియంసిలో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహణ



విశాఖపట్నం : జి.వి.ఎం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమీషనర్ ప్రోగ్రాంను ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ మంగపతి రావు, టోల్ ఫ్రీ నెం. 1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక 3 రోజులలో సమర్పించే నిమిత్తం ఆయా విభాగాల అధికారులను/జోనల్ కమీషనర్లకు పంపించారు. ఇందులో 1వ జోన్ కు సంబందించి 01, 2వ జోన్ కు సంబందించి 05, 3వ జోన్ కు సంబందించి 03, 4వ జోన్ కు సంబందించి 03, 5వ జోన్ కు సంబందించి 03, 6వ జోన్ కు సంబందించి 02, మొత్తము 17 ఫిర్యాదులు ఫోన్ ద్వారా స్వీకరించారు. డయల్ యువర్ కమీషనర్ లో స్వీకరించిన ఫిర్యాదులతో పాటూ, స్పందన కార్యక్రమాలలో స్వీకరించిన ఫిర్యాదులు, మునిసిపల్ పరిపాలన శాఖ వెబ్ సైట్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు 3 రోజులలో పరిష్కరించేందు కుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు మీషనర్లు తమీమ్ అన్సారీయా, రమణి, సి.సి. పి. విద్యుల్లత, డి.సి(ఆర్) ఫణిరామ్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. దామోదర రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : జోనల్ కమిషనర్ గోవిందరావు



భీమునిపట్నం: భీమిలి జోన్ పరిధిలో ఉన్న ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని దీనికి జోనల్ కమిషనర్ సిహెచ్ గోవింద రావు తెలిపారు భీముని జూన్ రెండో వార్డ్ మామిడి పాలెం గ్రామంలో సోమవారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు వర్షాకాలం ప్రారంభం కావడంతో అంటువ్యాధులు డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించారు.

అలాగే కరోనా వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ సానిటరీ ఇన్ స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు సిబ్బంది రవి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేసిన సనపల



మురళీనగర్ : గ్రేటర్ విశాఖ 50వ వార్డులో స్థానికంగా నివాసముంటు మధురవాడ ప్రాంతం నుంచి పండ్లు,పూలు తెచ్చి అమ్ముకుంటూ రోజువారి జీవనం గడుపుతున్నటువంటి కల్లు.లక్ష్మి అనబడే మహిళకు అకారణంగా రోడ్డు ప్రమాదం జరిగి హాస్పిటల్ లో చేరడం తెలుసుకొని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి సనపల వరప్రసాద్ వెంటనే వార్డు తెలుగుదేశం కార్యకర్తలను తీసుకొని నరసింహనగర్ లో గల ఆమె ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం సనపల వరప్రసాద్ సొంత నిధులు 5 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసారు.ఈ సందర్భంగా వరప్రసాద్ ఆమెకు ధైర్యం కల్పించి తదుపరి వైద్య ఖర్చుల నిమిత్తం ఏమైనా అవసరం ఏర్పడినట్లయితే అతనిని సంప్రదించమని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా వరప్రసాద్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పప్పల రామచంద్రావు, సనపల సత్యనారాయణ, ఎండా ధాత్రి, కంచరాన వరదరాజు, పోలయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

### పాలిసెట్ 2020 ప్రవేశపరీక్ష ఆన్‌లైన్ లో

## దరఖాస్తు చేసుకునే గడువు జూలై 21

భీమునిపట్నం: 2020 -21 విద్యాసంత్సరం లో పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కొరకు ఎంట్రన్స్ ఎగ్జామ్ జులై 21 వరకు గడువు పొడిగించారని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి వి శ్రీనివాసరావు విలేకర్ల సమావేశం లో తెలిపారు. పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన మరియు ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు హాజరు కాబోయే విద్యార్థిని విద్యార్థులకు 2020-21 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశం పొందుటకు పాలిసెట్ 2020 ప్రవేశ పరీక్ష ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే గడువు జూలై 21 తేదీ వరకు పొడిగించినట్లు మరియు 2020 ప్రవేశ తేదీని సాంకేతిక విద్యా శాఖ వారు త్వర లో ప్రకటిస్తారని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు polyc-etap.nic.in వెబ్ సైట్ పదవ తరగతి హాల్ టి కెట్ నెంబర్, పుట్టిన తేదీ మొబైల్ నెంబరు మరియు ఇతర వివరాలను పొందు పరుస్తూ నాలుగు వందల రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.

## ఉపాధ్యాయ వెబ్ మాస పత్రిక విడుదల

భీమునిపట్నం : పీఆర్టీయూ తరుపున వెలువడుతున్న పంచాయతీరాజ్ ఉపాధ్యాయ వెబ్ మాస పత్రిక సోమవారం పత్రిక సంపాదకులు పొత్తూరు రాజేంద్ర ప్రసాద్ వర్మ లాంఛనంగా విడుదల చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమాచారం ఉత్తర్వులు విద్యా విషయాలు కథలు కవితలుతో రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికి ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. తిరుపతి లో పంచాయతీ రాజ్ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి ఆదివారం ఆవిష్కరించారని అన్నారు.ప్రతీ జిల్లాలలో సోమవారం విడుదల చేస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రములో జిల్లా ఆద్యక్షుడు ఎన్ నర్సింహ మూర్తి రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షుడు జి టి వి ఎస్ పట్నాయక్ ఉపాధ్యక్షుడు జి. శ్రీనివాస్ ఎస్.గిరిజా రాణి భీమిలి ఆనందపురం పద్మనాభం మండల నాయకులు పాల్గొన్నారు.

# పెట్రోలు డీజిల్ ధరలను తగ్గించాలి




ములగాడ: కేంద్రం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని ఏఐటీయూసి డిమాండ్ చేసింది. పారిశ్రామిక ప్రాంతంలో ఏఐటీయూసీ మల్కాపురం జోన్ ఆధ్వర్యంలో మల్కాపురం ప్రధాన రహదారిపై సోమవారం నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు కె.సత్యాంజనేయ మాట్లాడుతూ అసలే కారోన వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే కేంద్రం ఇటువంటి నిర్ణయం తీసుకోవడం వలన మరింత భారం సామాన్యులపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ధరలు తగ్గించాలని, అలాగే ప్రతీ కుటుంబానికి నెలకు రూ.10వేలు చొప్పున అందజేయాలని డిమాండ్ చేశారు.

అంతే కాకుండా బియ్యం, నూనె, పప్పులు తదితర నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాలు ద్వారా సంవత్సరం పాటు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాంబాబు, నూనెలు సూరిబాబు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

### అప్పన్నకి 108 వెండిపుష్పాలు పల్లెంను

## బహూకరించిన ఎల్‌జి పాలిమర్స్ ఉద్యోగులు



సింహాచల శ్రీ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి గోపాలపట్నం ., వెంకటాపురం ఎల్జి పాలిమర్స్ ఉద్యోగుల తరఫునుంచి స్వామివారికి72 వేలు రూపాయల విలువ గల108 వెండి పుష్పాలు వెండి పెల్లము దేవస్థానం అధికారులకు అందించారుఈ కార్యక్రమంలో ఎల్జి పాలిమర్స్ ఉద్యోగులు పి పి సి మోహన రావు, జీ రాజు జి ఎం ప్రొడక్షన్, సురేష్ బాబు, హెచ్ ఎం పి నవీన్ , పట్నాయక్ , సురేష్, చక్రవర్తి.. తదితరులు పాల్గొన్నారు.

## 86వ వార్డు పేద ప్రజలకు న్యాయం చేయండి

### - జెడ్సీ శ్రీధర్ కు వినతి పత్రం అందజేసిన 'దామ'



గాజువాక:86వ వార్డులో ప్రభుత్వ పథకం నవరత్నాల్లో భాగంగా స్థానిక పేద ప్రజలు ఇంటి స్థలం కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరుతూ జోన్-5 జోనల్ కమిషనర్ శ్రీధర్ కు 86వ వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి దామ సుబ్బారావు ప్రజల తరపున వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గాజువాక లోని జోన్5 కార్యాలయంలో దామ సుబ్బారావు జెడ్.సి ని కలిసి సమస్య ను వివరిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దామ మాట్లాడుతూ ఆన్ లైన్ లో చాలా మందికి గత ప్రభుత్వంలో ఇల్లు మంజూరు అయినట్టు చూపించడటంతో ప్రస్తుతం ఇంటికోసం దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు వార్డ్ ప్రజలు తనను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారని అన్నారు. దీంతో వెంటనే జోనల్ కమిషనర్ శ్రీధర్ ని కలిసి సమస్య ను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు దామా సుబ్బారావు తెలిపారు. జెడ్ సి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, రాజ్ కుమార్ ఆచార్య, నిర్మలమ్మ , మండవ మోహన్ తదితరులు పాల్గున్నారు.

## కరోనా సమయంలో జర్నలిస్టుల పాత్ర అమోగం - పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు



మధురవాడ : లాక్‌డౌన్ సందర్భంగా ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులకు వైఎస్ఆర్సీపీ నాయకులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను మధురవాడ ప్రాంతం విలేకర్లకు సోమవారం పంపిణీ చేసారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖులు మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి కరోనా మహమ్మారిని దీటుగా ఎదుర్కొంటు విధులు నిర్వహిస్తున్న విలేకరులకు అండగా ఉండేందుకు ఈ కార్యాక్రమం నిర్వహించామన్నారు, ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు అండగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రతి ఒక్కరూ సామాజిక దూరం పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. విధి నిర్వహణ ఒక్కటే కాకుండా ఆరోగ్యంపై కూడా దృష్టిపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7 వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, పిళ్లా సూరిబాబు, పిళ్లా లక్ష్మణపాత్రుడు, పిళ్ళా అవినాష్, పివిజి అప్పారావు, వి. మారుతి ప్రసాద్, కుడితి రామారావు, పోతిన ఎల్లాజీ, అల్లాడ లింగేశ్వరరావు, పిళ్లా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# లోక కల్యాణార్థం అప్పన్న ఆలయంలో నేడు ప్రత్యేక హోమములు



సింహాచలం: సింహగిరి పై కొలువై యున్న శ్రీ సింహాద్రి నాథుని ఆలయంలో నేడు లోక కల్యాణం కాంక్షిస్తూ ప్రత్యేక హోమములు జరగనున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కరోనవ్యాధి ప్రబలకుండా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని సత్సంకల్పంతో గౌరవ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వారి ఇ ఆదేశాల మేరకు దేవస్థానం ఆలయ ఈ ఓ డి భ్రమరాంబ గారి సూచనలతో నేటి ఉదయం 7 గంటల నుండి స్వామివారి ఆలయంలో ద్వాదశాక్షరీ జపం సుదర్శన నరసింహ హోమము మరియు మహాశాంతి హోమంనిర్వహించ నున్నారు. లోక కల్యాణార్థం చేయుచున్న ఈ కార్యక్రమంలో స్వామివారికి ఏకాంత సేవలు అర్చకస్వాములు తో నిర్వహించ బడును భక్తులకు ప్రవేశం ఉండదని అధికారులు తెలియజేశారు.

# నిరుపేద వృద్ధురాలికి కర్రీ అప్పలస్వామి ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత



సింహాచలం : 98 వ వార్డ్ పరిది సింహాచలం పరిది జంగాల కాలనీ లోఈరోజు శ్రీ కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కాలనీలో నివాసముంటున్న 75 సంవత్సరాలవృద్ధురాలైన వానపల్లి అచ్చయమ్మ అనారోగ్యంతో తీవ్ర ఆర్థిక ఇబ్బంది పడుతుందని కోరాడ కృష్ణ ప్రసాద్ ట్రస్టుకు తెలియజేయగా ట్రస్ట్ చైర్మన్ శ్రీ కర్రీ అప్పలస్వామి ఆర్థిక సహాయంతో ఆమెకు 5 కేజీలుబియ్యం, కేజీ కందిపప్పు, కేజీ ఉప్మా నూక, లీటర్ ఆయిలు, కేజీ పంచదార, సబ్బులు, షాంపూలు మరియు 5 కేజీల కూరగాయలు మొదలగు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.

కరోనా వైరస్ అంతమొం దించేందుకు ప్రజలంతా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అడవివరం సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యులు కొలుసు గుర్నాథరావు లోగిశ్ గణేష్ మరియు కోరాడ కృష్ణ ప్రసాద్ ఎన్ అప్పారావుతదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు చేయూత




అనకాపల్లి : అనకాపల్లి జర్నలిస్టులు పలువురికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగుపాం నాగేశ్వరరావు చేయూత నందించారు. లాక్ డౌన్ నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న వారికి బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ బిజెపి సీనియర్ నాయకులు పి వి చలపతి రావు సౌజన్యంతో అందజేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ మాధవ్ చేతులమీదుగా వాటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో 84 వ వార్డు బిజేపీ కార్పోరేటర్ అభ్యర్ధి కోలపర్తి అరుణ , కోలపర్తి శ్రీను, పొలమలశెట్టి నాగేశ్వరరావు, వుడా రమేష్, కసిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన మత్స్యకారుడి మృతదేహం ఆచూకీ లభ్యం



తేలుతున్న మృతదేహం

గొలుగొండ : మండలంలో శనివారం రాత్రి తాండవ రిజర్వాయర్‌లో గల్లంతైన పాలిక గంగరాజు మృతదేహం ఆచూకీ సోమవారం లభ్యమైంది. తాండవ రిజర్వాయర్ లో గోపాలపురం మెట్ట వద్ద నీటిలో తేలుతూ స్థానిక మత్స్యకారులు కనబడింది దీంతో స్థానిక మత్స్యకారులు సమాచారాన్ని గొలుగొండ పోలీసు లకు తెలియజేయగా ఎస్సై ఎం.నారాయణ రావు ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక స్థానికుల సహాయంతో మృతదేహాన్ని రిజర్వాయర్ వద్దకు తీసుకువచ్చారు అనంతరం కేసు నమోదు చేసి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# విజయభాను సంపాదకీయం

## ఆహారం విషతుల్యమైతే..!?

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంట్నున ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్యల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సం రక్షించుకునేందుకు రైతులు విచక్షణారహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పు డు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకర స్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూరగాయలపై హానికరమైన రసాయనాలున్నట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృషించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారుచేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచినీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. దీనికితోడు భూగర్భ జలాల్లో ఫ్లోరిన్, ఆర్సెనిక్ లాంటివి మోతాదుకు మించి ఉండటం మూలంగా కూడా ప్రజలు రోగాలబారిన పడుతున్న స్థితి ఉన్నది.



సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ నాయి బ్రహణ పెద్దలు వైసీపీ నగర అధ్యక్షులు వంశి గారిని కలసి బొకె ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు..



హ్యాపీ ఈవెంట్ మేనేజెమెంట్ ను డైమండ్ పార్క్ దగ్గరలో గల నెహ్రూబజార్ రోడ్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, వంశీ చేతులమీదుగా ప్రాంభించారు.

## పిఎంపాలెం ట్రాఫిక్ సీఐని కలిసిన ఆటో కార్మికులు



మధురవాడ : లాక్ డౌన్ నిబంధనలు ఆటో డ్రైవర్లు తప్పక అనుసరించాలని పిఎం పాలెం ట్రాఫిక్ సీఐ టి. వి. విజయ్ కుమార్ వెల్లడించారు. పిఎం పాలెం ట్రాఫిక్ సీఐ గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన టి. వి. విజయ్ కుమార్ ని అభినందించేందుకు గాను సిఐటియు విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం నగర అధ్యక్షుడు పి. రాజ్ కుమార్ సమక్షంలో, మధురవాడ పరిసర ప్రాంతాల్లో ఉన్న పలు సిఐటియు ఆటో స్టాండ్ కార్మికులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ టి. వి. విజయ్ కుమార్ మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య ఇబ్బందికరంగా మారిందని దానికనుగుణంగా ఆటో కార్మికులు అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోవిడ్ నిబంధనలు అనుసరిస్తూ మాస్కు మీరు ధరిస్తూ, మాస్క్ ధరించిన వారిని మాత్రమే ఆటో ఎక్కించాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం కాలంలో ఆటో రిక్షా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయం అందరికీ విధితమే దానికనుగుణంగా ఆరోగ్యపరమైన నిబంధనలు అనుసరిస్తూ విధులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధురవాడ ఆటో రిక్షా అధ్యక్షుడు వాసు, నాగేశ్వరరావు, రమేష్ బాబు, ప్రసాద్, గణపతి రమణ, కృష్ణార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## పెదనందిపల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ

దేవరాపల్లి : మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు వై సి పి నాయకులు ఆదివారం శంకుస్థాపన చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు సహకారంతో మంజూరు చేసిన రూ.78 లక్షలు నిధులతో రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, గ్రామ సచివాలయం నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల పరిషత్ కిలపర్తి భాస్కరరావు, దేవరాపల్లి జడ్పిటిసి అభ్యర్థి కర్రీ సత్యం, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబు రావు, ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, లాలం జానకిరామ్ చేతుల మీదుగా శంకు స్థాపన, భూమి పూజ జరిగింది.

## మణి భూషణ్ 'వీణ' ప్రకృతి, ప్రాణుల అవగాన చిత్రం ప్రారంభం



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ వారి టివి టూరిజం - వరల్డ్ ఫస్ట్ ఇనీష్యేటివ్ ఎంటర్టైన్మెంట్.. సగర్వంగా సమర్పిస్తున్న .. వెబ్ సినిమా ..'వీణ వేణువైన సరిగమ విన్నావా' ఇది ప్రకృతి మరియ ప్రాణుల పట్ల అవగహన కల్పించే చిత్రం.. సినీ ప్రపంచం లో .. తొలిసారిగా ప్రయోగాత్మకంగ .. షూటింగ్ జరపుకోక ముందే .. స్ప్లాష్ ఫిల్మ్ ... ని రిలీస్ చేస్తున్న.. తొలి తెలుగు చిత్రం ఇది. మణి భూషణ్ కథ ,కథనం,దర్శకత్వం లో ఈ చిత్రాన్ని రాబ్ ప్రొడక్షన్ హౌస్... నిర్మిస్తుంది. నూతన హీరో, హీరోయిన్ ఈ చిత్రం తో పరిచయం అవుతున్నారు. ఆదిత్య భూషణ్, నయనిత ...ఈ చిత్రం లో తమ నటన తో మనల్ని అలరించడానికి.. సిద్దం .. ఈ స్ప్లాష్ ఫిల్మ్ లో ... టివి టూరిజం .. చానెల్ లో లైవ్ లో స్ట్రీమింగ్ అవుతుందని తెలిపారు..త్వరలో ముహర్తం షాట్ తో షూటింగ్ మొదలవుతుందని తెలియజేశారు. ఇందులో విశాఖ కళాకారులకు అవకాశం ఇస్తున్నారు. కావున విశాఖ నూతన నటి నటులు ఎవరైనా ఈ 9848418582 కి కాల్ చేసి సమాచారం పొందవచ్చని తెలిపారు.

## ఆటో డ్రైవర్‌లకు నిత్యావసర సరుకులు పంపిణీ



కంచరపాలెం : జివిఎంసి 50 వ వార్డు పరిది మాధవధార వద్ద సోమవారం ఉదయం 50 వ వార్డు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రగతి భారత్ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో 50 వ వార్డు అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ చేతుల మీదగా వార్డు లో ఉన్నటువంటి ఆటో డ్రైవర్ సోదరులకు బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగింది ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షురాలు పప్పల సునీత గారు, పార్టీ సీనియర్ నాయకులు పైడి ప్రతాప్ గారు,బగాతి విజయ్ గారు,నంబాళ ఈశ్వరరావు గారు,సనపల బంగార రాజు గారు, సీపాన రాము శివాజీ ,సీనియర్ కార్యకర్తలకు మాళతి, సుమతి,రాధ, మరియు ప్రసాద్ గారి అభిమానులు పాల్గొన్నారు.

## ఏజన్సీలో వానరాలకు విందు

కాకినాడ : హనుమత్ స్వరూపం అయిన వానరాలకు తూర్పుగోదావరి జిల్లా కాకినాడ బడే గోవిందరావు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బడే గోవింద రావు వానరాలకు ఆహారం అందించారు. ఏజన్సీ ప్రాంతమైన సూది కొండ ఏరియాలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న వానర సైన్యానికి ఆహారం అందిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా వానరాలు ఉంటాయని ఈ మార్గం గుండా ప్రయాణించే పర్యాట కులు వీటికి ఆహారం అందించడం జరుగుతందన్నారు.అయితే కరోనా లాక్ డౌన్ వలన ఏజన్సీలో పర్యాటకుల తాకిడి లేక పోవడం వలన వానరాలకు ఆహార కొరత ఏర్పడిం దన్నారు. ఇటుగా ప్రయాణించే పర్యాటకులు వానరాలకు తమ వంతుగా ఆహారం తీసుకెళ్ళి వాటికి అందిచాలని కోరారు.

## బ్రాహ్మణోత్తములకు కందుల నాగరాజు ఆసరా



విశాఖపట్నం : లాక్ డౌన్ కారణంగా అనేక ఇబ్బందులకు గురైన వారికి తన,పర బేధం లేకుండాఅన్నివర్గాలకు సహాయం చేసిన కేఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ రోజు అర్చకులకు, పురోహితులకు నిత్యావసరాలు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా శుభకార్యాలన్నీ రద్దుకావడంతో ఆదాయాన్ని కోల్పోయిన పురోహితులకు, ఆల యాలన్నీ మూతపడడంతో ఆర్థికంగా నష్టపోయిన అర్చకులకు ఈ రోజు బియ్యం, పప్పులు, నూనె, పంచదార వంటి నిత్యావసరాలను అందచేసినట్లు చెప్పారు.తమ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సహాయ కార్యక్రమాలకు వార్డ్ ప్రజలు అందిస్తున్న సహకారం మరువలేనిదని నాగరాజు అన్నారు. బ్రాహ్మ ణోత్తములకు సహాయం చెయ్యడం ఆనందంగా ఉందని నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆపత్కాలంలో తమకు సహాయపడ్డ నాగరాజుకు సహాయం అందుకున్న బ్రాహ్మణో త్తములు అనేక విధాల కృతజ్ఞతలు తెలియచేసారు.

అనంతరం నాగరాజు ను వేద ఆశీర్వచనాలతో దీవించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కేదార్నాథ్, బదరీనాద్ మరియు స్థానిక నేతలు కొట్నాల రమేష్, మేరీ,లారా, హేమలత,శంకరరావు, చిట్టమ్మ, మహాలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తోనే సుపరిపాలన : ఎమ్మెల్సీ మాధవ్



గాజువాక : దేశానికి సుపరిపాలన బీ.జే.పి తోనే సాధ్యం అని ఎమ్మెల్సీ పి. వి. ఎన్.మాధవ్ స్పష్టం చేసారు. కేంద్రంలో రెండోసారి బీజేపి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు, సాధించిన విజయాలు ,బడుగుబాలహీన వర్గాల వారికోసం 160 రకాల సంక్షేమ పథకాలను "జనజాగరణ" పేరుతో బీజేపీ 2.%ూ% కరపత్రాలను పంపిణీ చేసారు. బీజేపి శ్రేణుల ఆధ్వర్యంలో గాజువాకలోని ఇంటింటికి పంపిణీ చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మాదవ్ పాల్గొని మాట్లాడుతూ బీ.జే.పి కేంద్రంలో 2వ సారి అదికారంలోకి వచ్చాక ప్రదాని నరేంద్ర మోదీ ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, రామ జన్మభూమి, వంటి వందల యేల్ల సమస్యలను పరిష్కరిస్తూ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న గొప్పనాయకుడని కొనియాడారు. కరోనా మహమ్మారి బారిన పడకుండా సరైన సమయంలో లాక్ డౌన్ విదించి 130 కోట్ల దేశ ప్రజల ప్రాణాలను కాపాడి ప్రపంచ నేతగా మోదీ గారు ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. గతంలో టి.డి.పి ఇప్పుడు వై.సి.పి కేంద్రప్రభుత్వం ఇచ్చిన సొమ్మును మరియు రాష్ట్ర ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వకార్యాలయాలకు తమ పార్టీ రంగులు వేసుకునే పనిలో పడ్డారని, ప్రజా సంక్షేమం గాలికొదిలేసారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీ బీ.జే.పి యేనని, రానున్న రోజుల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తమ పార్టీకే పట్టం కడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ కరోనా కారణంగా ఇబ్బందిపడుచున్న దేశప్రజలను ఆదుకోవడం కోసం " ఆత్మ నిర్బర భారత్ " పేరుతో 20 లక్షల కోట్ల బారీ ఉద్దీపన ప్యాకేజి ప్రకటించి, సూక్ష్మ , చిన్న, మద్యతరగతి పరిశ్రమలకు , వ్యవసాయ రంగానికి పెద్ద యెత్తున నిదులు కేటా యించి, అన్ని రంగాల వారిని ఆదుకున్నారని అన్నారు. కేంద్ర సంక్షేమ పతకాలను ప్రజలకు కరపత్రాల ద్వారా వివరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గాజువాక నాయకులు శశిదరన్ పిళ్లై, సిరసపల్లి నూకరాజు, దాస్ , సిరసపల్లి అప్పారావు, మడగల కన్నయ్య,కరణం రామకృష్ణ,గంతకోరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం

## సరైన నిర్ణయం కాదు : గంటా నూకరాజు



భీమునిపట్నం: కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం సరైన నిర్ణయం కాదని భీమిలి టీడీపీ డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశమంతా కరోనా కారణంగా విలవిలలాడుతుంటే, సామాన్యులు దగ్గర నుండి, దనికుడు వరకు కోలుకోలేని స్థితిలో ఉన్నారని అన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ప్రతీ ఒక్కరి జీవనవిధానం కోలుకోలేని దెబ్బ తీస్తున్న కరోనా వైరస్ ఒకపక్క విలయతాండవం చేస్తుంటే కేంద్రప్రభుత్వం ఈవిధంగా పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

పెట్రోల్ మీద రూ.4-52 పైసలు, డీజిల్ మీద రూ.4-64 పైసలు పెంచి ప్రతీ సామాన్యుడు మీద అదనంగా భారం మోపారని అన్నారు. చమురు నిల్వలు కావలసినన్ని ఉన్నప్పటికీ ఈ విధంగా ధరలు పెంచడం సరికాదని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయిల్ బేరర్ ధరలు కనిష్ట స్థాయిలో ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ధరలు పెంచడం చాలా అమానుషం. సుమారుగా మూడు నెలల నుండి లాక్ డౌన్ లో ప్రతీ సామాన్యుడు సతమతమవుతున్న సందర్భాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నిటిమీద ధరలు పెంచి ప్రజలమీద అధికమైన భారం మోపుతున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని గంటా నూకరాజు సూచించారు.

ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, సంకురు భుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, కాసరపు ఎల్లాజి, గండి బోయిన పోలిరాజు, కె.ఎస్.ఆర్.కృష్ణారావు, దాసరి వెంకటేష్, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గం 34వ వార్డు స్వతంత్ర అభ్యర్థి తోట పద్మావతికి వార్డు వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త నీలకంఠరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు సుమారు 40 మంది రెడ్డి సామజిక వర్గం కార్యకర్తలు ఆమె ఆఫీసులో మద్దతు ప్రకటించారు. చివరి వరకు మీతోనే ఉండి మిమ్మలిని గెలిపించుకునే భాధ్యత మాదంటు భరోసా ఇచ్చారు. మద్దతు పలికిన వారికి కృతజ్ఞతలు తెలియజేసిన స్వతంత్ర అభ్యర్థి తోట పద్మావతి ... ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయుకులు పాల్గొన్నారు.

### వారపు సంతల దుకాణాదారులకు

## షాపులు నిర్మించి ఇవ్వటానికి ముందుకు వచ్చిన లూపిన్ సంస్థ



లూపిన్ సంస్థ స్థల పరిశీలన

అనంతగిరి : అనంతగిరి మండలంలో, కాశీపట్నం గ్రామంలో వారపు సంతల దుకాణ దారులకు షాపులు నిర్మించి ఇవ్వడానికి 'లూపిన్' సంస్థ ముందుకు వచ్చి రూ.20.లక్షలు మంజూరు చేయడం జరిగింది. అయితే ఆ షాపుల నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించవలసిందిగా సంస్థ ప్రతినిధి అర్జున్ అభ్యర్థన మేరకు రెవిన్యూ అధికారులు మెయిన్ రోడ్డు నుండి స్థానిక పంప్ హౌస్ వరకు హద్దులుగా సుమారు 1.00ఎకరా భూమిని కేటాయించి నందున సదరు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం జరిగిన గ్రామసభలో మండపర్తి, సీతంపేట తదితర గ్రామాల్లో మంచినీటి సమస్యలు, మరియు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ మరియు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి యు.కూర్మరావు, సెక్రెటరీ వై. రామస్వామి, గ్రామ పెద్దలు సిరగం దేముడు, పుష్పానందం తదితరులు పాల్గొన్నారు.

*విశాఖ పశ్చిమ నియోజకవర్గం 14 వార్డుల్లో ఉన్న పలు సమస్యలపై జివిఎంసి కమిషనర్ సృజనతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరిన విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ విజయప్రసాద్ మళ్ళ*



# జగన్ కబంధహస్తాల్లో ప్రజాస్వామ్యం

*- మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు*
*- అక్రమ అరెస్టులకు నిరసనగా టీడీపీ ఆందోళన*
*- దేవరాపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం*



దేవరాపల్లి : అవినీతి సిఎం వైఎస్. జగన్మోహనరెడ్డి పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ నేత, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలో రాష్ట్రంలో టీడీపీ నేతల అక్రమ అరెస్టులకు నిరసనగా ఆందోళన చేపట్టారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ శ్రేణులు పాలాభిషేకం చేసి వినతిపత్రం సమర్పించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యన్నీ కాపాడండి, సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం గవిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వై ఎస్ ఆర్ సి పి పాలన అవినీతిమయంగా మారిందన్నారు. దీన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులకు సిద్ధపడుతున్నారని ఆరోపించారు. అన్యాయంగా టీడీపీ నేతలు అచ్చింనాయుడు, ప్రభాకర్ రెడ్డి, చింతమనేని ని అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టెక్కలి ఎమ్మెల్యే అనారోగ్యంతో బాధపడుతూ ఉంటే నిర్దాక్షిణ్యంగా తీసుకువెళ్లి అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు బండారు రామారావు, చిటిమిరెడ్డి సూర్యనారాయణ, దొగ్గ అన్నంనాయుడు, ఎల్లేటి కరుణాకరరావు, కర్రి సింహాద్రిఅప్పలనాయుడు, పోతల పాత్రు నాయుడు, కొప్పాక కాసుబాబు, కొమర బాబురావు, పెద్దాడ వెంకటరమణ, అల్లు అబద్దం తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద క్షతగాత్ర బాలునికి

# సిఆర్‌పిఎఫ్.. ఆర్థిక సాయం

:చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం



విశాఖపట్నం : గాజువాక హైస్కూల్ రోడ్ లోని పెంటయ్యనగర్ కొండవాలు ప్రాంతంలో నివాసముంటున్న నిరుపేదలయిన దాకమర్రి అప్పారావు, జగదేశ్వరి ఇద్దరి సంతానంలో ఒకరు గత నెలలో కురిసిన భారీ వర్షానికి గోడ కూలి మృతిచెందారు,మరో కుమారుడు తీవ్ర గాయాలపాలై, ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయించుకుని ఇటీవలే డిశ్చార్జ్ అయ్యారు,

కుటుంబ పోషణ కష్టంగా ఉండడంతో శస్త్ర చికిత్స అనంతరం నిత్యం మందులు వాడాల్సి ఉండడంతో ఈ విషయాన్ని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సి ఆర్ పి ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం తో పాటు గాజువాక జోన్ కమిటీ దృష్టికి తల్లిదండ్రులు ఈ విషయాన్ని తీసుకొచ్చారు, దీనికి స్పందించిన ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం, గాజువాక ఫోరం ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి సంతోష్ కుమార్, కార్యదర్శి సౌజన్య, ఉప కార్యదర్శి, శ్రవంతి, సభ్యురాలు విజయలక్ష్మి, ఇతర కార్యవర్గ పరులు సోమవారం కళ, డివబాలుణి సభ్యురాలు విజయలక్ష్మి, ఇతర కార్యవర్గ సభ్యులు సోమవారం క్షత గాత్రుడైన బాలుణ్ణి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం బాలుని కుటుంబ సభ్యులకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం చేతుల మీదుగా పది వేల రూపాయల నగదును, నిత్యావసర వస్తువులైన బియ్యం,పప్పు దినుసులు,పంచదార,నూనె, సబ్బులు, ఇతర సరుకులను అందజేసారు, అనంతరం సీతారాం మాట్లాడుతూ, విధివశాత్తూ జరిగిన ప్రమాదంలో ఇద్దరు కుమారుల లో ఒకరు మృతి చెందడం, మరొకరు తీవ్ర గాయాలపాలై కుటుంబం మొత్తం శోక సంద్రంలో మునిగి ఉన్నారన్నారు, ఇటువంటి దయార్ధ్ర పరిస్థితుల్లో తమ గాజువాక ఫోరం సభ్యులు సమకూర్చుకున్న సాయం అందజేస్తున్నామన్నారు,పేద బాలుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చిన గాజువాక ఫోరం సభ్యులకు అభినందనలు తెలిపారు త్వరితగతిన ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు, తాము ఫోరం తరపున ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఈ పేద కుటుంబాన్ని, క్షతగాత్రుడైన బాలునికి త్వరలో జరగనున్న మరో శస్త్ర చికిత్స లో పేద కుటుంబాన్ని, క్షతగాత్రుడైన బాలునికి త్వరలో జరగనున్న మరో శస్త్ర చికిత్స లో తమవంతుగా ఆదుకునేల సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక సంస్కార్ స్కూల్ డైరెక్టర్ సిరసపల్లి నివాస్, స్థానిక నాయకుడు,పైల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫ్రీ ఆర్టీసీ బస్‌పాసు

దేవరాపల్లి : : ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫ్రీగా బస్ పాస్‌లను జారీ చేయడానికి ఏపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. డయాలసిస్ చేయించుకునేందుకు తరచుగా వెళ్లే కిడ్నీ పేషెంట్లకు ప్రయాణ ఛార్జీలు అధిక భారంగా మారుతున్నాయి. దీనితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 10 లక్షల మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు జగన్ సర్కార్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. పాక్షికంగా అంధత్వం కలిగిన వారికి కూడా ఫ్రీ పాస్‌లు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేవారు ఎంతటి వారికైనా శిక్ష తప్పదు

### తెదెపా ఆరోపణలు అవాస్తవం



**- వైకాపా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు**

సీతమ్మధార : ప్రజాస్వామ్య ప్రభుత్వం లో ప్రజలకు సేవ చేసేందుకు ఎన్నికైన నాయకులు అవినీతికి పాల్పడి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఎంతటికైనా శిక్ష అనుభవించక తప్పదని మాజీ మంత్రి అచ్చినాయుడు ను ఉద్దేశించి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వకర్త కె కె రాజు అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ అచ్చినాయుడు అరెస్టు పై తెలుగుదేశం పార్టీ వారు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. ముందుగా అచ్చినాయుడు వారి సభ్యులు సమక్షంలో ఆయనను అరెస్టు చేసి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. ఈ ఎస్ ఐ లో అవినీతి జరిగిందని 4 నెలలు తెలుసుకొని దానిపై ఒక కమిటీ వేసి విచారణ చేయటం జరిగిందని ఇంతటి అవినీతికి కారణమైన అచ్చినాయుడు ను, అప్పటి అధికారులను కూడా అరెస్టు చేయటం జరిగిందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం లో అనేక శాఖల్లో అవినీతి జరిగి ప్రజలకు చెందాల్సిన సొమ్ము తప్పు దోవ పట్టించారని అలాంటి వారికి శిక్ష పడిన రోజే ప్రజాస్వామ్య లో ప్రజా ప్రతినిధులు బాధ్యత గా మెలుగుతారని అన్నారు. ఆలాగే జె సి దివాకర్ రెడ్డి, జె సి ప్రభాకర్ రెడ్డి అడ్డగోలుగా ఒకే లైసెన్స్ తో రెండు మూడు బస్సులు నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారికి తగిన శిక్ష పడాలని అన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో జోన్-4 పర్యటన



ములగాడ: పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ జోన్-4 పరిధిలోని 61,62 వార్డులలో జోన్-4 జోనల్ కమిషనర్ పి. సింహచలం పర్యటించారు. కంటోన్మెంట్ జోన్లైన జనతా కాలనీ, ప్రకాష్ నగర్ లలో ఆయన పర్యటిస్తూ అధికారులకు సూచనలు ఇచ్చారు. కారోనో పోజిటివ్ కేసులు నమోదైన ప్రాంతంలో100 మీటర్లు చుట్టుప్రక్కల ప్రాంతాన్ని కంటోన్మెంట్ జోన్ గా పరిగణించే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా పోజిటివ్ కేసులు నమోదైన కుటుంబం లోని సభ్యులను వెంటనే క్వరంటాయిన్ కు తరలించాలని ఆదేశించారు. కంటోన్మెంట్ జోన్లో మెడికల్ దుకాణాలు, నిత్యావసర దుకాణాలు, పాలు అమ్మే దుకాణాలు తప్ప మరే ఇతర దుకాణాలు తెరవకూడదని, తెరిచే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసరం అయితే తప్ప జోన్ నుంచి బయటకు గాని,బయట నుంచి లోపలకు గాని ప్రజలు రాకుండా నియంత్రించాలని ఆదేశించారు. జెడ్ సి వెంట జోన్-4 కోవిడ్-19ప్రత్యేక అధికారి డాక్టర్ మురళీమోహన్, మల్కాపురం సి ఐ దుర్గా ప్రసాద్, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల : మంత్రి మల్లాడి

యానాం : ప్రభుత్వరంగంలో ఇంజనీరింగ్ కళాశాల యానాంకు మంజూరు కావడంతో దానికి సంబంధించి సాంకేతికపరమైన అనుమతులు , కళాశాల నిర్మాణం తదితర అంశాలు అన్నీ కొలిక్కి వచ్చాయని వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో యానాం ప్రజల చిరకాల వాంఛ సాకారమవుతుందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు . ఆదివారం సాయంత్రం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. నూతన ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించి ఎఐసిటిఇ ( ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ) ఇన్ స్పెక్షన్ పూర్తయ్యినట్లు తెలిపారు . ముందుగా రోబో ఆటోమేషన్ ఇంజనీరింగ్, ఆడి యానిమేషన్ గ్రాఫిక్ ఇంజనీరింగ్, డిజిటల్ టెక్నాలజీ ఫర్ డిజైన్ కోర్సులు ప్రారంభమవుతాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాల భవనం నిర్మాణం లోపు తాత్కాలికంగా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, పాలిటెక్నికల్ కళాశాలలో తరగతులు ప్రారంభమవుతాయని విశాతం పుదుచ్చేరికోటా 50 శాతం ఇతర రాష్ట్రాల కోటా50 శాతంతో విద్యార్థుల అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు .

ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ బోటనీ, జువాల కోర్సులు ప్రారంభించనానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

అదేవిధంగా విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం బియ్యం, కుకింగ్ సొమ్మును సైతం మదర్ అకౌంట్లలో వేయనున్నట్లు తెలిపారు.తాను లేవనెత్తిన 54 డిమాండ్లు పరిష్కారానికి ప్రభుత్వం శాఖలవారీగా ఇప్పటికే చర్యలు చేపట్టిందని తెలిపారు . సిఎఆర్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ఇసుక విధానం, వరదల సమయంలో ఇవ్వాల్సిన పరిహారం ఉన్నాయన్నారు.



ఫిబ్రవరి 7 నుండి మార్చి 1 వరకు భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ కి సరఫరా చేసిన చెరకు రైతులకు ఇంతవరకు పేమెంట్లు ఇవ్వకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఇవ్వాలని కోరుతూ కలెక్టర్‌ని కలసి వినతిపత్రం సమర్పించిన మాజీ శాసనసభ్యులు డా.కొండపల్లి అప్పలనాయుడు, కోళ్ల లలిత కుమారి, పార్టీ నాయకులు, చెరకు రైతులు తదితరులు

# నేర నిరోధానికి 'అవగాహనే ఆయుధం'

## - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐ.పి.ఎస్




విజయనగరం : విజయనగరం జిల్లాలో నేరాలను నియంత్రించేందుకుగాను ప్రజలకు అవగాహన కల్పించేందుకు "నేర నిరోధక అవగాహన వాహనం"ను విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజకుమారి, ఐపిఎస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామీణ, ఏజెన్సీ మరియు అక్షరాస్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లోను మరియు చట్టాలపై అవగాహనా లోపం కారణంగా ప్రజలు నేరాలకు గురవుతున్నారన్నారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలు ముఖ్యంగా మహిళలు నేరాలు, గృహహింస వంటి నేరాలకు ఎక్కువగా గురవుతున్నారన్నారు. అవగాహన లోపం కారణంగా సైబర్ నేరాలలో వారి ప్రమేయం లేకుండానే భాగస్తులవుతున్నారని, విద్యార్థి దశలో అవగాహనారాహిత్యం వలన ప్రేమ పేరుతో మోసాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నేరాలు నిరోధించడానికి జిల్లా పోలీసుశాఖ అధ్వర్యంలో చట్టాలపై ప్రజలలో అవగాహ కల్పించేందుకు పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కానీ, ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలనే లక్ష్యంతో శ్రవణ రూపంలో కాకుండా, దృశ్య రూపంలో, ప్రజలకు అర్ధమయ్యేరీతిలో, త్వరితగతిన అవగాహన కల్పించేందుకుగాను ప్రత్యేకంగా ఒక వాహనంలో డిజిటల్ టివిని ఏర్పాటు చేసి, ఉన్నతాధికారుల మెసేజ్‌లను, అవగాహన కల్పించే లఘు చిత్రాలను ప్రదర్శింపజేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంగా ప్రచార వాహనంతో ప్రదర్శనలు చేపడతామన్నారు. ఈ నేర నిరోధక ప్రచార వాహనం ద్వారా చట్టాలుపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా "సైబర్ సేఫ్టీ", "ఉమెన్ సేఫ్టీ", "రోడ్ సేఫ్టీ"లపై అవగాహన కల్పించే వీడియోలను ప్రదర్శించి అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా నేరాలు నిరోధించేందుకు వీలుంటుందన్నారు. ప్రస్తుతం కరోనా వ్యాధి ప్రబలుతున్న కారణంగా, కరోనా వ్యాప్తిని నివారించేందుకు పోలీసు శాఖ అధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, కరోనా నివారనా చర్యలగురించి ప్రజలలో అవగాహన కల్పించేందుకుకరోనా అవేర్‌నెస్ టీంలను ఏర్పాటు చేసామన్నారు. కరోనా వ్యాధికి వైద్యం కన్నా నివారణే ముఖ్యమని, ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించడం, వ్యక్తికి, వ్యక్తికి మధ్య 6 అడుగుల దూరం పాటించడం, తరుచూ చేతులను శుభ్రం చేసుకోవడం వంటి ముందు జాగ్రత్తలు పాటించడంద్వారా కరోనా వ్యాధిని నివారించవచ్చునన్నారు. కరోనా నివారణా చర్యల గురించి అవగాహ కల్పించేవిధంగా నేర నిరోధక ప్రచార వాహనం ద్వారా వీడియో క్లిప్పుంగులు, ఉన్నతాధికారుల మెసేజ్‌లను, అవగాహన కల్పించే లఘు చిత్రాలను ప్రదర్శింపజేసి కరోనా వ్యాధి నివారణకు ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. ఇతర ప్రాంతాలనుండి గ్రామాలలోనికి వస్తున్న వలస కార్మికులు తప్పనిసరిగా 14 రోజులపాటు హెూంక్వారంటైన్ పాటించాలని, కరోనా వ్యాధి వ్యాప్తికాకుండా స్వీయ నియంత్రణ పాటించి, కరోనా వ్యాప్తిని నియంత్రించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు, ఎస్బీ డిఎస్పీ సి.ఎం.నాయుడు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, ఎ.ఆర్. డి.ఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు వెంకటప్పారావు, జి.రాంబాబు, శ్రీనివాసరావు, డి.శ్రీహరిరాజు, వైవిసియం ఎర్రంనాయుడు, డి.రమేష్, టి.ఎస్.మంగవేణి, తిరుపతిరావు, ఆర్ఐలు శ్రీహరిరావు, మరియు ఇతర పోలీసుఅధికారులు, సిబ్బంది పాత్రికేయులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రజా వ్యతిరేక పాలనపై టీడీపీ నాయకులు రెవెన్యూ అధికారికి మెమోరాండం సమర్పణ



పెద్దాపురం : సోమవారం రాష్ట్రంలో జరుగుతున్న వైసీపీ ప్రజా వ్యతిరేక పాలన, వైసిపి అరాచక పాలన,వైసీపీ అవినీతి పరిపాలన, వైసిపి చేస్తున్న ఇసుక స్కాములు, ల్యాండ్ స్కాములు, లిక్కర్ స్కాములు, భూ దందాలపై పెద్దాపురం నియోజకవర్గ తెదేపా నాయకులు పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి మెమో రాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, పెద్దాపురం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), శ్రీ ఆడబాల శ్రీహరి రావు (చిట్టిబాబు), కాకినాడ రామారావు రంధి సత్యనారాయణ, కొరుపూరి రాజు, మాజీ ఎంపీలు, ఆకూనూరి సత్తిబాబు, రమేష్, సామర్ల కోట పట్టణ అధ్యక్షులు ఆడబాల కుమారా స్వామి, బడుగు శ్రీకాంత్, ఎలిశెట్టి చిన నారాయణ (నాని), కందుల విశ్వేశ్వరరావు, నూనె రామారావు, పాలచర్ల ఉమా మహేశ్వర రావు (బుజ్జి) మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరాపల్లి-పినకోట గ్రామాల మధ్య రహదారి కష్టాలు

**- తాత్కాలిక కాజేవేకు భారీ గోతులు**
**-ఏడేళ్లగా నత్తనడకగా సాగుతున్న వంతెన నిర్మాణం**
**- సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులు ఆందోళన**



దేవరాపల్లి : దేవరాపల్లి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న శారదానది పై వంతెన నిర్మాణానికి ఏడేళ్ళు పూర్తి కావస్తున్నా ఆ వంతెన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడం వలన 200 గిరిజన గ్రామాలకు రహదారి కష్టాలు తప్పలేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం దృష్టి సారించి ఈ గిరిజన గ్రామాలకు రహదారి కష్టాలు తీర్చాలంటూ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు డి. వెంకన్న అన్నారు. ఆదివారం తాత్కాలికంగా నిర్మించిన కాజేవే ఇటీవలే కురుస్తున్న వర్షాలకు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో గిరిజనులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా ఆరు కోట్ల రూపాయలు వెచ్చించి అసంపూర్తిగా ఎందుకు వంతెన నిర్మాణాన్ని విడిచారు అంటూ గిరిజనులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. రానున్న వర్షాకాలంలోపు ఈ వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే గిరిజనులతో భారీ ఎత్తున ఆందోళన చేపడతామని వెంకన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి. దొంగ బాబు, కె. నాయుడు,ఎం. దేవుడు తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక సహాయకులకు శిక్షణా కార్యక్రమం



భీమునిపట్నం: స్థానిక వెటర్నరీ హాస్పిటల్ లో నూతన పశుసంవర్ధక సహాయకుల ఒక సంవత్సర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 15 2020 నుండి జూన్ 14 2021 వరకు ఏడాది పొడవునా శిక్షణా కార్యక్రమం జరుగుతాయని స్థానిక సహాయ సంచాలకులు డాక్టర్ బివి రమణ అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం కు విశాఖపట్నం ఎస్ ఎం ఐఎల్ఈ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్ మురళీధర్ హాజరై అక్కడ ఉన్న సిబ్బందికి అక్కడకి వచ్చిన జం తువులకు ఎలా ప్రధమ చికిత్స చేయాలో శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భీమిలి, పద్మనాభం మండలాల నుండి డాక్టర్ శ్రీని వాసు డాక్టర్ సిహెచ్ వి బాను పూర్ణిమ, డాక్టర్ కె మహేష్ కుమార్, డాక్టర్ ఆర్ అనుపమ మరియు భీమిలి, పద్మనాభం మండలం పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


# వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్‌లలో ఫార్మసిస్ట్‌లు తప్పనిసరి



అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్ లలో ప్రజలకు మందులను జారీ చేయడానికి క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్ లను తప్పనిసరిగా నియామకం చేయాలని స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ ద్వారా జిల్లా సమాఖ్య అధ్యక్షులు ప్రకాశరావు రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. ఆయన స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ గారిని కలిసి ప్రజా ఆరోగ్యం లో ఫార్మసిస్ట్ పాత్ర ఏమిటో వివరించి వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్ లలో ఫార్మసిస్ట్ ల నియామకం చేపట్టాలని ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో ఫార్మసీ చట్టంలోని అధికరణ 42 మరియు డ్రగ్స్ మరియు కాస్మటిక్స్ చట్టంలోని అధికరణ 65 ప్రకారం మందులను క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్ ల ఆధ్వర్యంలోనే మందులు జారీ ప్రక్రియ జరగాలని, అలా కాని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం చట్ట ఉల్లంఘనకు పాల్పడినట్లేనని, ప్రజా ఆరోగ్య భద్రత దృష్ట్యా గత ప్రభుత్వాలు చట్టసభలలో చట్టాలను తీసుకు వచ్చారని, ఈ రోజు ఆ చట్టాలను ఉల్లంఘిస్తూ ఫార్మసిస్ట్ లు లేకుండా ప్రజలకు మందులను జారీ చేయించాలనుకోవటం సబబు కాదని, ఏ మందును ఎవరికీ ఎంత మోతాదులో ఇవ్వాలో, వివిధ రకాల మందులకు మధ్య, తినే ఆహారానికీ మధ్య ఎటువంటి విష ప్రభావ రియాక్షన్ లు ఉంటాయి, తత్ఫలితంగా ఎలాంటి దుష్ప్రభావాలు వస్తాయి వంటి విశేష ఔషధ పరిజ్ఞానాన్ని ఫార్మసిస్ట్ మాత్రమే కలిగి ఉంటారని, ఫార్మసిస్ట్ లు లేకుండా మందులు జారీ చేయించటం ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడవడమేనని, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్ లలో ఫార్మసిస్ట్ లను కూడా తప్పనిసరిగా నియమించి ప్రజలకు మందులను జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే న్యాయపోరాటం చేస్తామని, జిల్లావ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# ప్రయాణికుల 'నడక'యాతన

## అధ్వాన్నంగా రేవడవీధి నుండి కొప్పుకొండ రహదారి



అధ్వాన్నంగా ఉన్న రహదారి

కొయ్యూరు : కొయ్యూరు మండలం రావణాపల్లి పంచాయతీ రేవడవీది జంక్షన్ నుండి కొప్పుకొండ గ్రామం వరకు రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. ఇదే రహదారి గుండా అధికారులు కొయ్యూరు మండల కేంద్రానికి రావాలన్న, కేడీపేట ఆసుపత్రికి వెళ్లాలన్న నానా అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ రోడ్డుపై నడవాలంటే నరకం చూస్తున్నామని వాపోతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మరింత అధ్వాన్నంగా తయారైందని. కొన్ని సందర్భాల్లో వాహనాలు జారి పడి గాయాల పాలైన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తుల చేపట్టాలని కోరుతున్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న రమణకి జూనియర్ ఆర్టిస్ట్‌ల చేయూత



విశాఖపట్నం : పాత ఆర్టిస్టు అయినటువంటి చిప్పాడ.రమణకి ఆరోగ్యం బాగులేని కారణంగా. జూనియర్ ఆర్టిస్ట్ మరియు కొంతమంది సహాయంతో 18000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ ఆర్టిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్. నాగల తిరుమలేష్. క్యాషియర్ బోగిసం చంద్రకళ.గాడు.లక్ష్మి రాజ్యం . మామిడి విజయకుమార్.కొలి. సంతోష్. అమ్మాజీ. గౌరీ, కళ్యాణి, వరలక్ష్మి. శాంతమ్మ. వేళాంగిణి, ఆరిలోవ. లక్ష్మి.మేరి. గంట్యాడ. శంకర్. మురళి.ప్రేమ్ కుమార్.వాసు. గిరిధర్. సీతా.ఒమ్మి.అప్పలరాజు.తదితరులు పాల్గొన్నారు.

# శృంగవృక్షం గ్రామంలో సారా పట్టివేత



అన్నవరం/తొండంగి : తూ.గో.జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం గ్రామంలో సారా అమ్ముతున్న సమాచారం అందడంతో తొండంగి ఎస్సై సిహెచ్. విద్యాసాగర్ మరియు కాని స్టేబుల్స్ తనిఖీలో సారా బాటిల్స్ దొరకడంతో తక్షణమే సారాని స్వాధీనం చేసుకుని విక్రయ ఇస్తున్న వ్యక్తి ని కస్టడీ లోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో బాదంపప్పును డైట్‌లో చేర్చండి

విశాఖపట్నం : ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం సమగ్ర విధానం గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటారనిన్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి తెలిపారు. గత సంవత్సరాల్లో, రోజు మొత్తం వేడుకలు సామూహిక యోగా ప్రదర్శనలను కలిగి ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు అనేక ఆసనాలను అభ్యసించడానికి కలిసి వచ్చారని వివరించారు. యోగా మొత్తం ఆరోగ్యం అనే భావనను నింపుతుందన్నారు. ఇందులో ఆరోగ్యకరమైన ఆహారం, ప్రశాంతమైన మనస్సు మరియు ఆరోగ్యకరమైన శరీరం ఉంటాయన్నారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాను అభ్యసించడం ద్వారా ఆరోగ్యంగా ఉండటానికి ఉత్తమమైన మార్గాన్ని చూడాలన్నారు. ఈ సందర్భంగా బాదంను మన డైట్లో భాగం చేసుకోవాలన్నారు. బాదం పప్పులో విటమిన్ బి 2, మెగ్నీషియం, ఫాస్పరస్ మొదలైన అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయన్నారు.

## 17,18న బందుకు పిలుపునిచ్చిన రాష్ట్ర జేఏసీ నూతన కార్యవర్గం

అరకులోయ : ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మెన్గా జెండా ఏలియా ప్రధాన కార్యదర్శిగా సున్నం వెంకటరమణ ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల హక్కులు చట్టాలను పరిరక్షణకు పోరాటంలో ఆదివాసీ ప్రజా సంఘాలతో ఏర్పాటుచేసిన జేఏసీ హక్కులు సాధనకు పోరాటం చేస్తుందన్నారు ఇందులో భాగంగా ఈనెల 17 18న రాష్ట్ర మన్యం బందుకు పిలుపునిచ్చారు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రద్దు చేసిన జీవో నెంబర్ 3 వెంటనే వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిటిషన్ దాఖలు చేయాలని మనోభావాలకు భంగం కలగకుండా పరిపాలన కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతిని చాటుతున్న ప్రధాని మోడీ : ఎమ్మెల్సీ మాధవ్



అనకాపల్లి : ప్రపంచంలో భారత దేశ శక్తిని చాటుకున్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ అనీ ఎమ్మెల్సీ మాధవ్ పేర్కొన్నారు. జన జాగరణ్ అభియాన్ పేరుతో కొత్తూరు నర్సింగరావుపేట లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోడీ నాయకత్వాన్ని ఆమోదించి ఆయనను అత్యధిక మెజారిటీతో రెండోసారి ప్రజలు గెలిపించారన్నారు. యు.పి.ఏతో సహా దానికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ అతని శక్తి ముందు నిలవలేకపోయింది అన్నారు. అంత్యోదయ స్ఫూర్తి కి పూర్తిగా కట్టుబడి లక్షలాది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు సత్వరం చర్యలు తీసుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజాసంక్షేమం రెండు పారదర్శకంగా అమలుచేస్తూ 24 గంటలు పని చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం 2014 నుంచి 2019, మోదీ 2020 లో కూడా భారత పేదరిక నిర్మూలన ఇదివరకెన్నడూ రీతిలో అత్యంత వేగంగా కొనసాగుతోందని చెప్పారు. 2019 నాటికి ఆయుష్మాన్ భారత్ పథకం వల్ల 50 కోట్ల మందికి వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. 2.5 కోట్ల ఇళ్ ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద 15.74 కోట్ల మంది ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద కోట్ల మంది నమోదయ్యారని పేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దుతో నల్లధనం వెలికి వచ్చిందని బ్యాంకుల్లో లక్షల కోట్లు అందుబాటులోకి వచ్చాయనారు. అన్ని రకాలైన సమాజిక, ఆర్థిక సంక్షేమ పథకాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. సంక్షేమ పథకాలు, బీమా పథకాలు, ఆరోగ్య రక్షణ పథకాల వల్ల జీవన పరిస్థితుల్లో ప్రగతి కనిపించిందనారు. విద్యలో నాణ్యత పెరిగిందని మేకిన్ ఇండియా, పారిశ్రామిక ప్రోత్సాహకాలతో పరిశ్రమలు పెరిగి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని స్పష్టం చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి అవసరమైన కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయని తెలిపారు. భారతదేశాన్ని అత్యున్నత స్థాయిలో నిలపడమే కాకుండా అభివృద్ధిని చేసేందుకు ప్రధాని మోడీ విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్నది బిజెపి పాలనే అన్నారు. సమావేశానికి మండల అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. అంతకుముందు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ని ఆవిష్కరించి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేశారు. కార్యవర్గ సభ్యులు గంగుపాం నాగేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొణతాల అప్పలరాజు, పట్టణ అధ్యక్షులు కోలపర్తి శ్రీను, 84 వ వార్డు బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థిని కోలపర్తి అరుణ, జిల్లా ఉపాధ్యక్షులు పాలమర శెట్టి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పుడా రమేష్ ,పట్టణ కార్యదర్శి కర్రి రామకృష్ణ, ఎస్సీ మోర్చా సెల్ జిల్లా నాయకులు కొండబాబు, పరమేశ్వర రావు, ఏ. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ అధికార ప్రతినిధి పాండు జన్మదిన వేడుకలు



మాధవధార : పూర్వ విద్యార్థుల సంఘం ఛైర్మన్ సనపల బంగారు రాజు ఆధ్వర్యంలో నగర టిడిపి అధికారి అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు జన్మదిన వేడుకలు ఘనంగా పూర్వ విద్యార్థుల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగారావు కేక్ కట్ చేస్తూ 53 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఛైర్మన్ సనపల బంగార్రాజు, సనపల పాండురంగారావు, సనపల మాధవరావు, సనపల రాంబాబు, పప్పల వరాహ నరసింహం, పప్పల గౌరీశ్వర రావు, భగవతి వరబాబు , సనపల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా మధ్యాహ్నం పేద విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.

## సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి ..



కంచరపాలెం : సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ 53 వ వార్డు శానిటరీ ఇనస్పెక్టర్ రమణ పెర్కొన్నారు . ఈమేరకు నరేంద్ర నగర్ సచివాలయ కార్యలయం ఆవరణలో సోమవారం స్థానిక ప్రజలకు సీజన్ వ్యాధులపై తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగహన కల్పించారు. ముఖ్యంగా కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . తరచుగా తాకే ఉపరితర ప్రదేశాలను ఎప్పటికపుడు శుభ్ర పరచుకోవాలని, తరచు చేతులను శుభ్ర పరచుకోవడంతో పాటుగా వ్యక్తి గత గృహ వస్తువులను ఇతరులతో పంచుకోకుండా ఉండటం ద్వార కరోనా వైరస్ వ్యాప్తి ని అరికట్టవచ్చన్నారు . ప్రతి ఒక్కరు విడిగా మాస్క్ లు ధరించాలని , దగ్గే తప్పుడు, తుమ్మినప్పుడు చేతిని అడ్డు పెట్టుకోవాలని సూచించారు . కార్యక్రమంలో బాగంగా కరపత్రాలను అందజేశారు.

కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ ప్రవీణా మహిళా పోలీస్ జి .స్వప్నా , హెల్త్ సెక్రెటరీ రాణి సిబ్బంది పాల్గున్నారు .

## గెడ్డపూడికతీత పనులు ప్రారంభం



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో గల ఎర్రకోణం పూడికతీత సమస్య ఎప్పటినుండో ఉంది అన్న విషయము అందరికీ విదితమే...ఈసమస్యను పరిష్కరించేందుకుగానూ పరవాడ యువకులు కొందరుశ్రీకారము చూట్టారు.యువకులు కష్టంచిపనిచేసి విజయం సాదించారు.పరవాడ జనసైనికులు, సి ఎఫ్ డబ్ల్యూ యూత్ సభ్యులు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆర్థిక సహాయ సహకారాలతో గ్రామంలో ఏళ్ల తరబడి పరిష్కారం కానటువంటి "ఎర్ర కోణం"సమస్యకు సోమవారముతో ముగింపు ఏర్పడింది.ఎర్రకోణంపూడికతీత పనులును సోమవారము ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పైల శ్రీనువాసురావు , చుక్క రామనాయుడు, సిరిపురపు అప్పలనాయుడు, పైలసన్యాశిరావుమాష్టర్, చక్క సన్యాసి రావు, పైలా రామ చంద్రరావు, రెడ్డి శ్రీను చేతులుమీదగా ప్రారంభించారు. అనంతరము గ్రామపెద్దలు మాట్లడుతూ యువకులు చేపడుతున్న ఈకార్యక్రమం ఎంతో శుభపరిణయమనీ అని అన్నారు. ఈకార్యక్రమంలో పైల హరీష్ , చుక్కసన్యాశిరావు,రెడ్డి పాపారావు, బొద్దపు అయ్యబాబు, పైలా అప్పి, పైలా చినఅక్కునాయుడు, కూంద్రపు ఐర్సింగ్ రావు, గొరుపుటి వెంకట్రావు, గండి శ్రీను(పోస్ట్ మాన్), గండి సన్యాసినాయుడు, రెడ్డి శ్రీను (బ్రదర్ ఆఫ్ రామారావు), అభిరామ్ ,మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరము జనసేన నాయకులుచుక్క నాగు, సి ఎఫ్ డబ్ల్యూ యూత్ అధ్యక్షుడు వర్రీ చంద్రశేఖర్ మాట్లడుతూఈ సమస్యకు పరిష్కారంగా నిలిచెన గ్రామ ప్రజలందరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## టీడీపి నాయకులే టార్గట్‌గా
## అరెస్టులు సాగుతున్నాయి
### జిల్లా తెలుగు మహిళా ఆధ్యక్షురాలు కురుమిన లీలావతి



భీమునిపట్నం: అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడే అచ్చెన్నా యుడు గొంతు నొక్కేందుకే అర్ధరాత్రి అరెస్టులు జరిగాయని లీలావతి విమర్శించారు. సోమవారం మీడియాతో మాట్లా డుతూ అచ్చెన్నా యుడి పాత్ర ఈఎస్ఐ కొనుగోలులో ఉన్నట్లైతే ఆయనను ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ స్వతంత్రంగా పనిచేయనీకుండా చేస్తున్నారన్నారు. ఇదే రీతిలో హైదరాబాదులో జేసీ ప్రభాకర్ రెడ్డి ఆయన కుమారుని అనవసరంగా అరెస్ట్ చేసి ప్రజల్లో భయభ్రాంతులను నింపెందుకు చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను, దౌర్జన్యాలను ప్రజల ఆస్తులు నష్టాలను రాష్ట్రమే కాక రెండు తెలుగు రాష్ట్రాల్లోనీ ప్రజలు గమనిస్తున్నారని, వైకాపా పాలనకు చరమగీతం పాడే రోజులు త్వరలో ఉన్నాయని లీలావతి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే వెలగపూడి పై వైకాపా వర్గీయుల దాడి



ఆరిలోవ : అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం వెళ్లిన తెదేపా ఎమ్మెల్యేపై వైకాపా వర్గీయులు దాడి చేశారు. విశాఖలోని అరిలోవ 13వ వార్డులో శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుపై వైకాపా మద్దతుదారులు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు తెదేపా కార్యకర్తలకు గాయాలయ్యాయి. వీరిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైకాపా దాడికి నిరసనగా ఎమ్మెల్యే అక్కడే బైఠాయించి నిరసనకు దిగారు. దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## హలో కొంచెం దూరం



విశాఖ సిటీ : హలో కొంచెం దూరం అనే నినాదం తో ప్రముఖ ఈవెంట్స్ డైరెక్టర్ మరియు ప్రొడ్యూసర్ వీరుమామ సతీమణి సౌజన్య సీమంతం నిర్వహించారు . ఏ కార్యక్రమమైనా వినూత్న రీతిలో నిర్వహించే వీరుమామ , ఈసారి తన సొంత కార్యక్రమాన్ని అందరికి స్ఫూర్తి దాయకంగా నిర్వహించారు .అతి తక్కువ మందితో ప్రతి ఒక్కరికి ముందుగా థెర్మో స్కానింగ్ చేసి , శానిటైసర్ చేసి , హలో కొంచెం దూరం అని ప్రత్యేకంగా ముద్రించిన మాస్కులు పంచిపెట్టి కార్యక్రమం చేశారు. పంచిపెట్టే సారి లో కూడా శానిటైసర్ మాస్కులు ఇచ్చారు . కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతిఒక్కరు మాస్కులు వాడాలని వీరుమామ సౌజన్య దంపతులు పిలుపునిచ్చారు .

## అర్హులైన నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన టీడీపీ శ్రేణులు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో ఇల్లు గాని,ఇళ్ళ స్థలాల కానీ లేని పేద,బడుగు, బలహీన వర్గాలకు చెందిన కొంత మంది నిరుపేదలు ఇళ్ళ స్థలాలకు దరఖాస్తు చేసుకోలేక పోయారు.

అలాగే గ్రామంలోని వాలంటీర్లు కూడా పూర్తి స్థాయిలో ఇళ్ళ స్థలాలు లేని వారి వివరాలు సేకరించలేక పోయారు.

## 47వవార్డులో కరోనా పాజిటివ్ నేపథ్యంలో జివియంసి జోన్ 4 కమిషనర్ పర్యటన




కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 47 వ వార్డులో రాంజీస్టేట్ సచివాలయం(270) పరిధిలో కరోనా కేసు వచ్చిన తరుణంలో జోనల్ కమిషనర్ సింహాచలం, రాజేష్ సంబందించిన ప్రాంతాన్ని పరిశీలించి అడ్మిన్ కిరణ్మయీ కి సచివాలయం సిబ్బందికి వాలింటర్స్కి, ఆశ వర్కర్స్కి తగు సూచనలు చేసి, ప్రత్యేక ఫార్మాట్ ఇచ్చి వాలంటీర్స్ సహకారంతో ప్రతీ ఇంటికి వెళ్లి సంబందించిన ప్రాంతంలో ఉన్న ప్రజలకు అవగాహనా కలిపించి కాంటాక్ట్ జాబితా మరియు ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించాలని వార్డు శానిటేషన్ అధికారి రామకృష్ణ గారు పర్యవేక్షణలోజరపండని ఆదేశాలు జారీ చేసారు.

సంబందించిన ప్రాంతంలో వైస్సార్సీపీ నాయకులు కోరిబిల్లీ విజయ్ వెల్లి హైపో సోడియం క్లోరైడ్ ద్రావణం పిచికారీ జీవీఎంసీ పారిశుధ్య కార్మికులతో చేయంచి, ప్రజలు సహకరించాలని జాగ్రత్తగా మెలగాలని సూచించారు. ఈ చర్యలో భాగంగా వసంతాల అప్పారావు, సుకుమార్, సురేష్ తదితరులు పాలొగొన్నారు.

## భీమిలి పోలీసు స్టేషన్‌లో పని చేసిన స్వీపర్ కుమార్తె కి ఆర్థిక సహాయం



భీమునిపట్నం : భీమిలి పోలీస్ స్టేషన్లలో స్వీపర్ గా పనిచేస్తున్నగుంటుమని లక్ష్మీ ఈ నెల 8 అనారోగ్యంతో మరణించింది అందుకు అని గతం లో భీమిలి పోలీసు స్టేషన్ లో పని చేసిన సిబ్బంది మరియు ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కలిసి ఇరవై ఎనిమిది వేలు ఆర్థిక సాయం లక్ష్మీ కుమార్తె కు కర్రీ కనకకు సోమవారం ఎస్ ఐ సంతోష్ అందజేసారు.

## వివాహాలకు ఇంక బ్రేక్

దేవరాపల్లి : వివాహాలకు ఆదివారంతో ముహూర్తాలు ముగిశాయి కరోనాతో వేసవిలో జరగాల్సిన వివాహాలకు బ్రేక్ పడింది. చివరకు లాక్‌డౌన్ నిబంధనలకు అనుగుణంగా 50 మంది బంధు మిత్రులతో వివాహాలు జరుపుకున్నారు. ఆదివారం ఒక్కరోజే ముహూర్తాలు ఉండటంతో పెద్ద ఎత్తున పెళ్లిళ్లు జరిగాయి. మళ్లీ ముహూర్తాల కోసం నిరీక్షించాలి. 21న జ్యేష్ఠ అమావాస్య ప్రారంభమవుతుంది. ఇక వివాహాలకు జూన్ 22 నుంచి ఆగస్టు 14 వరకూ ఉండే శ్రావణ మాసంలోనే మంచి ముహూర్తాలు ఉన్నాయి.

# ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందజేస్తాం

- టెక్నాలజీ ఉపయోగించి సత్ఫలితాలు సాధిస్తాం
- నాటుసారా, గంజాయి నియంత్రణ కొరకు ప్రత్యేక టీమ్‌లు
- విశాఖ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బొడ్డేపల్లి కృష్ణారావు





విశాఖపట్నం : విశాఖ రూరల్‌లో ప్రజలకు శాంతిభద్రతల పరంగా ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా మెరుగైన పోలీసింగ్ అందజేసేందుకు కృషి చేస్తానని విశాఖ రూరల్ ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన బొడ్డేపల్లి కృష్ణారావు తెలియజేశారు. సోమవారం నగరంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా అధికారుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు రూరల్ ఎస్పీగా విధులు నిర్వర్తించిన అట్టాడ బాబూజీ బదిలీ కావడంతో బి.కృష్ణారావు ఈ స్థానంలో విధుల్లో చేరారు. బి.కృష్ణరావు, 2014 ఐ.పి.ఎస్., బ్యాచ్ కు చెందిన వారు. గతంలో విశాఖపట్నం జిల్లాలో ఓ.ఎస్.డి., గా పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం ఏ.పి.ఎస్.పి., 6వ బెటాలియన్ మంగళగిరి కమాండెంట్ గా పనిచేస్తు బదిలీపై విశాఖపట్నం జిల్లా ఎస్.పిగా వచ్చారు. ముందుగా కార్యాలయానికి చేరుకున్న ఎస్పీ కృష్ణారావుకు పోలీసు సిబ్బంది తరపున పేరెడ్, పోలీసు వందనాలు స్వీకరించారు. అనంతరం రూరల్ అధికారులు నూతన ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడిమా సమావేశంలో కృష్ణారావు మాట్లాడుతూ ప్రశాంతమైన పోలిసింగ్‌ను ప్రజలకు అందించడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. పోలీసు సిబ్బందితో కలిసి సమన్వయంతో పనిచేస్తానని, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటామని ఆయన తెలియజేశారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం కలగకుండా, త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సేవ చేస్తానని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, రూరల్ ప్రాంతాలలో నాటుసారా, గంజాయి నియంత్రణ కొరకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి అక్రమదారులను ముట్టడి చేస్తామని ఆయన తెలియజేశారు. రూరల్ ప్రాంతంలో కరోనా నివారణ కొరకు మరిన్ని చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాటి నియంత్రణ కొరకు ప్రజలలో భౌతిక దూరం, స్వీయ పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. విశాఖ ఏఓపి ఏరియాలలో మరిన్ని చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి సమర్ధవంతంగా నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తామని తెలియజేశారు. తమ సిబ్బందికి ఎంతటి కష్టమొచ్చినా పోలీసుశాఖ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన ఎస్పీ బి.కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాహుల్ దేవ్ సింగ్ ఐ.పి.ఎస్., అదనపు ఎస్.పి., స్పెషల్ ఆఫీసర్, ఎస్.ఈ.బి., - సతీష్ కుమార్ ఐ.పి.ఎస్., ఓ.ఎస్.డి., నర్సిపట్నం - బి.అచ్యుతరావు., అదనపు ఎస్.పి., క్రైమ్ - దామోధర్ నాయిడు ఐ.పి.ఎస్., ఏ.ఎస్.పి., చింతపల్లి - డా. వి.బి.రాజ్ కమల్, డి.ఎస్.పి., పాడేరు -తుహిన్ సిన్హా ఐ.పి.ఎస్., ఏ.ఎస్.పి., నర్సిపట్నం - కె.శ్రావణి డి.ఎస్.పి., అనకాపల్లి - ఎస్.అప్పల నాయుడు, డి.ఎస్.పి., డి.ఎస్.బి., మొదలైన వారు ఉన్నారు.





ఎస్పీగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం సిటీ పోలీసు కమిషనర్ ఆర్.కె.మీనా,- విశాఖపట్నం రేంజ్, డి.ఐ.జి., ఎల్.కె.వి.రంగారావు, జిల్లా జడ్జ్ బి.ఎస్.భానుమతి, జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ మొదలైన వారిని బొడ్డేపల్లి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా హిందీ ఆఫీసర్ రమేష్‌బాబు దర్శి కు డాక్టరేట్



విశాఖపట్నం : విజయవాడ బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతీయ కార్యాలయంలో పనిచేయుచున్న రమేష్ బాబు దర్శి కు విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు తను చేసిన పరిశోధనను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రముఖ సాహితీవేత్త "ప్రభాఖేతాన్ కే ఉపన్యాసాలలో నారి" అనే అంశంపై హిందీ విభాగాధిపతి ఆచార్యులు మరియు ఓరియంటల్ భాషా అధ్యక్షులు నల్లా సత్యనారాయణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనా పత్రాన్ని విశ్వవిధ్యాలయంకు సమర్పించారు. రమేశ్ బాబు హిందీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన అనంతరం పిహెచ్డి పూర్తిచేసి ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడాలో హిందీ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఉపకులపతి ఆచార్య. పి. వి. జి. డి. ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా రమేష్ బాబు ఉత్తర్వులు అందుకున్నారు. రమేశ్ బాబుకు డాక్టరేట్ ప్రధానం చేయడం పై బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు.

ఈ సందర్భంగా దర్శి రమేష్ బాబు మాట్లాడుతూ తన పరిశోధనలో యెంతగానో సహకరించిన ఆచార్య నల్లా సత్యనారాయణ మరియు ఇతర విశ్వవిద్యాలయ సిబ్బందికి, బ్యాంక్ ఆఫ్ బరోడా విజయవాడ రీజనల్ మేనేజర్ శ్రీ సి.హెచ్ రాజశేఖర్ మరియు ఇతర బ్యాంక్ సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలియచేసారు.

## అసెంబ్లీ నిర్వహణపై ఉన్నతస్థాయి సమావేశం

అమరావతి: ఏపీ బడ్జెట్ సమావేశాలపై స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్యక్షతన సోమవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమీక్షలో అసెంబ్లీ నిర్వహణ, భద్రతపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శాసన మండలి చైర్మన్ షరీఫ్, మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, డీజీపీ గౌతమ్ సవాంగ్, వైద్య శాఖ సెక్రటరీ జవహర్ రెడ్డి, చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి, విప్ల శ్రీనివాసులు, ఉదయభాను, కాపు రామచంద్రారెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక జాగ్రత్తలు.. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ..కొవిడ్ నేపథ్యంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. అసెంబ్లీ, ౦ండలిలోని ప్రతి సీటును శానిటేషన్ చేస్తున్నామన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధర పై వ్యాట్ తగ్గించాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి



విశాఖసిటీ : కోవిడ్ 19 దెబ్బకి దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవు తున్నారు నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడానికి ఆదాయం లేక ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ధర పై వ్యాట్ పెంచే ప్రజలను ఇంకా ఇబ్బంది పెడుతున్నారు అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. సోమవారం విశాఖపట్నంలో రమణి కుమారి మాట్లాడుతూ కరోనా వైరస్ వల్ల దేశంలో లాక్ డౌన్ ఐదు దఫాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది దీనివలన ప్రజలకు ఎటువంటి ఆదాయం లేక చాలా ఇబ్బందులకు గురయ్యారు దాని నుంచి ప్రజలు కోలుకోలేని పరిస్థితులు ఉంటే మళ్లీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచటం సబబు కాదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ రవాణా వ్యవస్థ చాలావరకు దెబ్బతిన్నదని మళ్లీ ఇటువంటి ధరలు పెంచి ప్రజల మీద భారం పెంచడం మంచిది కాదని నిత్యావసర వస్తువుల మీద కూడా ధరలు పెంచి ప్రజల మీద భారం మోపడం సరికాదని ఆమే దుయ్యబట్టారు. కోవిడ్ 19 వల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారికి ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి సహకారం లభించలేదు ఇప్పటికి మూడు నెలల నుంచి కేంద్ర ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటిస్తే ప్రభుత్వం ప్రజలకు ఒక నెల? 1000 ఆర్థిక సహాయం అందించి సరిపెట్టుకుంది. తక్షణమే ప్రజలకు మిగతా రెండు నెలలకు ప్రతి కుటుంబానికి పది వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలియజేసారు చేశారు.

దేశం మొత్తం మీద కరోనా కేసులు రోజుకు పదివేలు మరణాలు కూడా వందల మీద పెరుగుతున్నాయి దానిపై కేంద్ర ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను బాధలను అర్థం చేసుకోవాలని వారికి తక్షణ సహాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## టెన్త్ పరీక్షలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్

అమరావతి: పరీక్షల సంసిద్ధతకు విద్యార్థుల్లో మానసిక స్థైర్యం నింపాలని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పదవ తరగతి పరీక్షలపై ఆయన అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు,జేసీ, పేరెంట్స్ కమిటీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కరోనా నేపథ్యంలో అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, పాఠశాల విద్య కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# అప్పన్న కు వెండి పళ్ళెం బహూకరించిన సిఎంఆర్ అధినేత



సింహాచలం: శ్రీ సింహాద్రి నాధునికి సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకట రమణ సుమారు 660 గ్రాముల 35 వేలు విలువచేసే వెండి పళ్ళెంను సతీ సమేతంగా స్వామి వారికి సమర్పించారు.

సింహాద్రి నాధుని దర్శనం అనంతరం ఆలయ స్థానాచార్యులు ట పీ రాజగోపాల చార్యులు మరియు ఆలయ ఎఈ ఓపి రామారావులకు పళ్ళెంను అందజేశారు.


# ఆఫ్ఘన్ విద్యార్థులకు గీతం వీడ్కోలు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖ ప్రాంగణంలో వివిధ పి.జి. కోర్సులు పూర్తి చేసుకున్న ఆఫ్ఘనిస్తాన్ విద్యార్థులకు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. నిత్యం యుద్ధ వాతావరణంలో జీవిస్తూ మరోపక్క ఆఫ్ఘన్ సమాజంలో అణచివేతకు గురవుతున్న మహిళలను గుర్తించి వారికి ఆసక్తికర రంగాలలో ఉన్నత విద్యను అందించడానికి "ఆసియా ఫౌండేషన్" అనే స్వచ్ఛంధ సంస్థ తీసుకున్న చొరవతో వీరంతా దేశ సరిహద్దులు దాటి భారత దేశానికి వచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయో కెమిస్ట్రీ, ఎంబిఎ, సైకాలజీ, అంతర్జాతీయ వాణిజ్యం, ఎమ్ఎ, ఎమ్‌టెక్ వంటి భిన్న తరహా పి.జి. కోర్సులలో వీరికి రెండేళ్ళ క్రిందట అవకాశం కల్పించారు. మొత్తం 10మంది ఆఫ్ఘన్ మహిళలలో 20 ఏళ్ళ వయుస్సు వారి నుంచి 55 సంవత్సరాల వయుస్సు గల వారి వరకు ఉండటం విశేషం. గీతంలో విద్యాభ్యాసం పూర్తి చేసిన వీరందరూ దేశం దాటి వచ్చామన్న విషయాన్ని ఇప్పటికీ నమ్మలేక పోతున్నామని పేర్కొన్నారు. భారత దేశంలో ముఖ్యంగా విశాఖలో గత రెండేళ్ళుగా గడిపిన రోజులు తమ జీవితంలో ఎంతో ప్రశాంతమైనవని వారు తెలిపారు.గీతంలో తమను ఆఫ్ఘన్ రాయిబారులుగా పరిగణిస్తూ శ్రద్ధ తీసుకోవడం వల్ల మొదట్లో ఉన్న బెరుకుదనం పోయిందని, మళ్ళీ అవకాశం లభిస్తే పి.హెచ్‌డి. కూడా ఇక్కడే చేయాలని ఉందని స్పందనను తెలిపారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ మహిళా అక్షరాశ్యతలో వెనకబడిన దేశాలలో ఆఫ్ఘనిస్తాన్ ఒకటని పేర్కొన్నారు. ఆసియా ఫౌండేషన్ తీసుకున్న చొరవ ఆఫ్ఘన్ మహిళల జీవితంలో వెలుగు నింపాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సమాజంలో, దేశంలో మార్పు తప్పనిసరిగా వస్తుందన్నారు. గీతంలో పి.జి.కోర్సులు పూర్తి చేసిన ఆఫ్ఘన్ మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గీతం అంతర్జాతీయ విద్యార్థి విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.పి.కిషన్ మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తీర్ణతను ఆఫ్ఘన్ రాయబార కార్యాలయానికి, ఆసియా ఫౌండేషన్‌కు తెలియబరిచామన్నారు. ప్రభుత్వ లాంఛనాలు పూర్తి అయిన వెంటనే సర్టిఫికేట్‌లను విద్యార్థులకు పంపుతామని తెలిపారు.

కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్లు రాఘవయ్య, ప్రొఫెసర్ లుబ్జానిహర్, ప్రొఫెసర్ అనీమా దధిచి, ప్రొఫెసర్ వి.రమేష్, డాక్టర్ ప్రగతి, ప్రొఫెసర్ పి.మంజుశ్రీ, ప్రొఫెసర్ రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు చిగురింపజేస్తున్న చైనా టీకా!



హైదరాబాద్ : కరోనా మహమ్మారిని కట్టడి కోసం వ్యాక్సిన్ కనిపెట్టడానికి చైనాలోని ఔషధ తయారీ సంస్థ సినోవ్యాక్ బయోటెక్ చేస్తున్న ప్రయత్నాలు ఆశలు చిగురింపజేస్తున్నాయి. తమ ప్రయత్నాలు ఫలించి మందు మార్కెట్లోకి వస్తే వేల ప్రాణాలు నిలువరించిన వారమవుతామని ఆ సంస్థ ఇటీవల పేర్కొన్నది. తాము తయారు చేసిన టీకా సానుకూల ఫలితాలను ఇస్తున్నదని సినోవ్యాక్ బయోటెక్ తెలిపింది. మానవులపై ప్రయోగాత్మకంగా నిర్వహించిన ఈ టీకా మొదటి రెండు దశలు పూర్తి చేసుకుందని, 'కరోనా వ్యాక్స పేరుతో అభివృద్ధి చేస్తున్న ఈ టీకాను మొత్తం 743 మందిపై ప్రయోగిం చామని సినోవ్యాక్ పేర్కొన్నది. 18-59 ఏండ్ల మధ్య వయసు ఉన్నవారిపై ఈ టీకా ప్రయోగాలు చేసినట్లు వెల్లడించింది.

టీకా తీసుకున్న 14 రోజుల తర్వాత వారిలోని 90 శాతం మందిలో కరోనా వైరస్‌తో పోరాడే యాంటీ బాడీలు ఉత్పన్నం అయ్యా యని స్పష్టంచేసింది. తమ వ్యాక్సిన్ తీసుకున్న వారికి తీవ్రస్థాయి దుష్ప్రభావాలు ఏమీ ఎదురుకాక పోవడం ఊరటనిచ్చే అంశమని, ఇక మూడో దశ ట్రయల్స్ దేశం బయట నిర్వహిం చాలను కుంటున్నామని సినోవ్యాక్ బయోటెక్ వెల్లడించింది. ఇందుకోసం బ్రెజిల్‌లోని ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. కాగా, కరోనాకు టీకాను కనుగొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా రెండు డజన్లకుపైగా పరిశోధనా ప్రయత్నాలు జరుగుతున్నాయి.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com